జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 27 ఫిబ్రవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 353 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఫల్గుణ మాసము , తిథిఏకాదశి - 22:35:23 వరకు నక్షత్రంఆరుద్ర - 10:49:45 వరకు కరణంవణిజ - 11:34:36 వరకు, విష్టి - 22:35:23 వరకు పక్షంశుక్ల యోగంఆయుష్మాన్ - 19:43:15 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

**వసలదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం**

న్యూయార్క్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు

మిగతా1 2లో..

## జూబ్లీహిల్స్ వెంకన్నకు పుష్పయాగం

**రెండు టన్నుల పూలతో విశేష అలంకరణ**

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో పుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. గురువారం జరిగిన

మిగతా 2లో..



## ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలు

- ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం
- ఇరు దేశాల మధ్య కుదిరిన ఎంవోయూ
- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పే మెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధాను లు సంయుక్త ప్రకటనలో వెల్లడిం చారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు

మిగతా 2లో..

### ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

**ఇన్‌స్టాలో వంద మిలియన్లు దాటిన ఫాలోవర్లు**

న్యూఢిల్లీ, ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు.

మిగతా 2లో..

# టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం

## గ్రూప్-1 పరీక్షలను నిర్వహించాం

భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పన పైన దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని అన్నారు.

- నియామక పత్రాలను అందించాం
- అభ్యర్థుల తరపున పోరాటం చేశాం
- కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించాం
- తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు
- కానీ.. తమపై ఆధిపత్యాన్ని స్వీకరించరు
- వెలిడిక్టరీ కార్యక్రమంలో సీఎం రేవంత్



హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ ఆధిపత్యాన్ని స్వీకరించరని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలకులకు వ్యతిరేకంగా కొట్లాడేవారు శ్రీమంతులు కాదని పేర్కొన్నారు. సమక్క, సారక్క, కాకతీయులు ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడారని గుర్తుచేశారు. హైదరాబాద్ లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ట్రైనింగ్ పూర్తి చేసుకున్న గ్రూప్--1, 2 అధికారుల వెలిడిక్టరీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇందులో 271 మంది గ్రూప్--1, 171 మంది గ్రూప్--2 అధికారులు,

మిగతా 12లో..

### సీఎం రేవంత్‌తో హిమాచల్ మంత్రి భేటీ



12 లో

## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

- మౌలిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

మిగతా 12లో..

### తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**మొత్తం 45మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు**

**పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం**

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన

మిగతా 12లో..

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు



- మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ
- ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక
- మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సీఎం రేవంత్ సమావేశం
- అధికారుల సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు ఆదేశం

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్

మిగతా 2లో..

# ఎక్కడ చూసినా కూల్చివేతలే

**తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం**

- పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు
- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కేటీఆర్



ఖమ్మం,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని

మిగతా 2లో..

### కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

- నాలుగు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం
- కుమ్మెర ఘటనపై లోతుగా దర్యాప్తు

**బాధ్యులపై కేసు నమోదు: ఎస్పీ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): నాగర్‌కర్నూల్‌లో జరిగిన కుల వివక్ష దాడి , పోలీసుల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది.

మిగతా 12లో..

### వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం

**వారిని ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదే**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): ఖమ్మం వెలుగుమట్ల ఘటనపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. పేదలు కాంగ్రెస్ పేటెంట్ అని వ్యాఖ్యానించారు. తమది పేదల ప్రభుత్వమని తెలిపారు. తెలంగాణ హైకోర్టు ం

మిగతా 12లో..



## వివాహ బంధంతో ఒక్కటైన విరోష్

పెళ్లి ఫోటోలను షేర్ చేసిన రష్మిక

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): నటులు విజయ్ దేవరకొండ, రష్మిక వివాహబంధంతో ఒక్కటైనట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం 10.10కి రష్మిక మెడలో విజయ్ మూడుముళ్లు వేసినట్లు సమాచారం . దీంతో ఈ జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ పెళ్లి వేడుక రెండు సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా జరుగుతోంది. ఉదయం విజయ్ వైపు నుంచి హిందూ

మిగతా 12లో..

# సంపాదకీయం

## మమతా బెనర్జీ కళ్లు తెరవాలి!

బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్ల తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడుతున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీతంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి.

తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రేషన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

# ఎక్కడ చూసినా కూల్చివేతలే

మొదటిపేజీ తరువాయి..

విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా



మీ తరఫున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పూ జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్ళెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ


మొదటిపేజీ తరువాయి..

రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టా÷-గ్గ÷ట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది (÷బి।ట।సజీ ఇనీబీసబి తిపపతిణసజీబితినీని ఇజీబ।). ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.

## జూబ్లీహిల్స్ వెంకన్నకు పుష్పయాగం

మొదటిపేజీ తరువాయి..

ఈ కార్యక్రమంలో దివ్యమైన పుష్పసుగంధాలతో, భక్తి పారవశ్య వాతావరణంలో పుష్పయాగ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయంలో ఫిబ్రవరి 17 నుండి 25వ తేదీ వరకు జరిగిన వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిసిన సంగతి తెలిసిందే. నిత్యకైంకర్యాలు, బ్రహ్మోత్సవాల సందర్భంగా అర్చకులు, పరిచారకులు, అధికారులు, భక్తులవల్ల తెలియకుండానే ఏవైనా లోపాలు సంభవించి ఉంటే, వాటి నివృత్తి కోసం పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఉదయం 5.00 గంటల నుండి 6.30 గంటల వరకు యాగశాలలో వేదపండితులు వైదిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉదయం 9.00 నుండి 11.00 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి దివ్య ద్రవ్యాలతో అభిషేకం చేసి స్వామివారిని శోభాయమానంగా అలంకరించారు. మధ్యాహ్నం 3.00 నుండి 5.00 గంటల వరకు పుష్పయాగం కన్నులపండువగా జరిగింది. 12 రకాల పుష్పాలు, 6 రకాల పవిత్ర ఆకులతో స్వామివారికి పుష్పసమర్పణలు నిర్వహించారు అర్చకులు. చామంతి, రోజా, గన్నేరు, సంపంగి, మ్లలె, కనకాంబరం, తామర, కలువ, మాను సంపంగి తదితర పుష్పాలతో పాటు తులసి, దవనం, మరువం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను వినియోగించారు. ఈ మహోత్సవం కోసం సుమారు 2 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా సమర్పించినట్లు తెలిపారు ఆలయ అధికారులు. బెంగళూరు నుండి ప్రత్యేకంగా పుష్పాలు తెప్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎల్.ఏ.సీ చైర్మన్ ఏ.వి.రెడ్డి, ఏఈవో రమేశ్, ఆలయ అర్చకులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నిరంజన్ కుమార్, శ్రీహరి తదితర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలు



మొదటిపేజీ తరువాయి..

ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ హామీ ఇచ్చారు. ÷ూగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు.

భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని



కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి. రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

మొదటిపేజీ తరువాయి..

సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,



ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సిఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు.

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు

మొదటిపేజీ తరువాయి..

యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4



మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అ÷-జ్గ÷ంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్లు సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

## గిరిజన కళపై ఐదు రోజుల శిక్షణ

హైదరాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సబ్యసాచి ఘోష్ సూచనల మేరకు గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా వినూత్నంగా 20 మంది క్రాఫ్ట్ టీచర్స్ మరియు 10 మంది గిరిజన ఆర్టిజన్స్ మొత్తం 30 మందికి గిరిజన సంప్రదాయక కళల పైన ఫ్యాబ్రిక్ బ్లాక్ ప్రింటింగ్ అనే అంశంపై ఐదు రోజుల రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాదులో 26 వ తేదీ నుండి 2 మార్చ్ వరకు నిర్వహిస్తున్నారు. శిక్షణలో పాల్గొన్న అభ్యర్థులు ఐటిడిఏ ఉట్నూర్, ఏటునాగారం, భద్రాచలం, ప్లెయిన్ ఏరియా నుండి సంబంధిత ఐటిడిఏ అధికారుల ద్వారా నామినేట్ చేయబడి రావడం జరిగింది. వీరందరికీ భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నారు.

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన-26/2025-26
... 28.02.2026 ... 09.03.2026 14.00 ... 09.03.2026 14.30 ... 10.03.2026 14.00 ... 10.03.2026 14.00 ... 17.03.2026 15.00 ...
www.tender.telangana.gov.in ... www.tgsouthernpower.org ... 040-23431311 ...
సం/- చీఫ్ మేనేజర్, ఆపరేషన్, రూరల్ జోన్, టీజీఎస్‌పీడీసీఎల్, గగన్‌విహార్, నాంపల్లి, హైదరాబాద్
R.O.No.16098-PP/CL/ADVT/1/2025-26, Date:26.02.2026

# జాతీయ సేవా పథకం శిబిరాల ద్వారా సేవలు అందించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్**





**ఆదిలాబాద్ బ్యూరో,ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి) :** జాతీయ సేవా పథకం శిబిరా ల ద్వారా ప్రజలకు సేవలు అందించాలని ఉట్నూర్ సమ గ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రా జెక్టు అధికారి యువరాజ్ మ ర్మాట్ అన్నారు. బుధవారం ఉట్నూర్‌లోని ఐటిడిఎ కార్యాలయంలో ఉప సంచాల కులు జాదవ్ అంబాజీ, జాతీ య సేవా పథక నిర్వాహకురా లు కొరిమి ప్రత్యూష,ఉట్నూర్ గిరిజన గురుకుల డిగ్రీ (బాలి కల) కళాశాల ప్రిన్సిపాల్ శ్రీవా ణి లతో కలిసి ఉట్నూర్ గిరిజ న గురుకుల డిగ్రీ (బాలికల) కళాశాల, జాతీయ సేవాపథకం (వాలంటీర్స్) స్వచ్ఛంద సే వకులకు టీ-షర్టులను అంద జేశారు. ఈ సందర్భంగా ప్రాజె క్టు అధికారి మాట్లాడుతూ జా తీయ సేవా పథకం శిబిరాల ద్వారా ప్రజలకు సేవలు అం దించాలని తెలిపారు. ఉట్నూ ర్ పరిధిలోని నాగపూర్ గ్రామ పంచాయతీలో సేవా కార్యక్ర మాలు సక్రమంగా నిర్వహిం చాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంబంధిత అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జూపల్లికి ఘన స్వాగతం





**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా బోరజ్ మం డలం చెనాక పోరాట ప్రాజెక్టు దగ్గర ఇండస్ట్రీ అబ్ కొరకు భూములను చూడటానికి ఏ రియల్ సర్వే కొరక వచ్చిన రా ష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూ పల్లి కృష్ణారావుకి ముఖ్యమం త్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డికి, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి లకు ఆదిలాబా ద్ హెలిప్యాడ్ దగ్గర ఘణ స్వాగతం పలికారు. అనంత రం డిసిసిబి మాజీ చైర్మన్ అ డ్డి భోజారెడ్డి, తలమడుగు మాజీ జెడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి తదితరులు కూడా మంత్రి కి ఘన స్వాగతం పలికి శాలు వాతో ఈ సందర్భంగా సన్మా నించి సత్కరించారు.

# శ్రీరాంపూర్ ఏరియాలో కార్మిక సమస్యలపై టిబిజికెఎస్ వినతి



**మంచిర్యాల26, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలో పని చేస్తున్న సింగరేణి కార్మికులు వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొం టున్న పలు సమస్యలు, మౌలిక వసతుల లోపాలపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకే ఎస్) శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ కు జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిబిజికెఎస్ శ్రీరాంపూర్ శాఖ ఆధ్వర్యంలో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే పలు సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. ప్రధాన డిమాండ్ల ప్రకారం, సింగరేణి కాలనీల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, కార్మికులకు సరైన వైద్య సదుపాయాలు కల్పించి, ఆసుపత్రుల్లో సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేయాలని, శ్రీరాంపూర్ ఏరియాలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, కార్మికులపై పని భారం తగ్గించాలన్నారు. గనుల్లో కార్మికుల భద్రత దృష్ట్యా రక్షణ చర్యలను మరింత కఠినంగా అమలు చేయాలని, కాలనీల్లో పరిశుభ్రత లోపాలను తొలగించి, పారిశుధ్య చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని, కార్మికులకు సంబంధించిన సమస్యలపై అధికారులు వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకోవాలని, అవుట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కాలనీల్లో నివసిస్తున్న కార్మిక కుటుంబాలకు అవసరమైన మౌలిక వసతులు ప్రభుత్వం ద్వారా అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలపై యాజమాన్యం ప్రత్యేక సమావేశం నిర్వహించి పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కురి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్, సీనియర్ నాయకులు వంగ తిరుపతి, కేంద్ర సంయుక్త కార్యదర్శి పానుగంటి సత్తయ్య, కేంద్ర చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొగాకు రమేష్, శ్రీరాం పూర్ ఏరియా కార్యదర్శి గడ్డం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్మి కుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేస్తామని సంఘ నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య బదిలీ



**మంచిర్యాల, 26, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ అధికారుల బదిలీల్లో భాగంగా మంచిర్యాల అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్యను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనను అదే జిల్లాలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. జిల్లా యంత్రాంగంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, ఇకపై స్థానిక సంస్థల కార్యాకలాపాలను పర్యవేక్షించనున్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయన త్వరలోనే కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు.

## అదిలాబాద్ జిల్లాను అన్ని రంగాల్లో

# అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యం

**తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు**







**ఆదిలాబాద్ బ్యూరో, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి) :** అన్ని రంగాల్లో వెనుకబడి ఉ న్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర పర్యాటకశాఖ సాంస్కృ తిక శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాం స్కృతిక శాఖ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు గు రువారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరిన మంత్రి, జిల్లా లోని భీంపూర్, బోరజ్ మండ లాల పరిధిలో గల హట్టిఘాట్ పంప్ హౌస్, చనాకా-కొరాట బ్యారేజ్ ప్రాంతాలను ఏరియ ల్ సర్వే ద్వారా పరిశీ లించా రు. హైదరాబాద్ నుండి నాగ పూర్ వరకు ఇండస్ట్రియల్ కా రిడార్ అభివృద్ధి పరిశీలన లో భాగంగా హట్టి ఘాట్ పంప్ హౌస్ వద్ద క్షేత్రస్థాయిలో ప ర్యటించి ప్రాజెక్టు పనుల పురో గతిని సమీక్షించారు. ఈ సంద ర్భంగా అదిలాబాద్ మున్సిప ల్ చైర్మన్ అనూష జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కి మెమొరాండం సమర్పించారు. అదిలాబాద్ ప్రజలు వేసవి కాలంలో ఎదు ర్కొంటున్న నీటి సమస్యను మంత్రి కి వివరించారు. అది లాబాద్ పట్టణానికి మిషన్ భగీరథ ద్వారా నిర్మల్ నుండి 30 ఎంఎల్ డి ల వాటర్ రా వాల్సి ఉం దంగా కేవలం 15 నుండి 18 ఎం ఎల్ డి ల వా టర్ మాత్రమే వస్తుందని, మి గిలిన వాటర్ ని ఫుల్ ఫిల్ చేసుకోవడానికి చనాక బ్యారే జ్ వద్ద ఒక ప్యూరి ఫికేషన్ ప్లాంట్ ఏర్పాటు చేసి అక్కడి నుండి పైప్ లైన్ ద్వారా అది లాబాద్ పట్టణానికి వాటర్ సప్లై చేసే విధంగా అవకాశం కల్పించాలని అక్కడ వాటర్ ప్యూ రిఫికేషన్ ప్లాంట్ నిర్మిం చాలని మంత్రికి విన్నవించా రు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడు తూ, ఆదిలాబాద్ జిల్లాను అ న్ని రంగాల్లో అభివృద్ధి పరచ డమే ప్రభుత్వ లక్ష్యమని స్ప ష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరి తగతిన పూర్తి చేసి రైతులకు సమృద్ధిగా సాగునీరు అందిం చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. చనాకా-కోరాట బ్యారేజ్ ద్వారా చేకూరే సాగు నీటి ప్రయోజనాలపై ఇంజనీ రింగ్ అధికారులతో సమగ్రం గా చర్చించి పలు సూచనలు చేశారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ముఖ్య మంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, పి.సుదర్శన్ రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె.శశాంక, ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ శేషరా వ్ రాథోడ్, ఆర్డీఓ స్రవంతి, త హసిల్దార్లు శ్రీనివాస్, రాజేశ్వ రి, నలంద ప్రియ, బండారి సతీష్ వివిధ శాఖల అధికారు లు,తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల నిర్వహణకు

# పటిష్ట ప్రణాళికలు రూపొందించాలి





**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ జానకి షర్మిల**

**ఖానాపూర్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని గోదావరి నది పుష్కరాల నిర్వహణకు ఇప్పటినుంచే పటిష్ట ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న గోదావరి పుష్కరాలు నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంను దర్శించుకోవడానికి, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు జిల్లా నుంచే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ప్రాంతాల వారీగా పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని, పుణ్యస్నానాలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా చూడాలని ఆదేశించారు. భక్తులకు వసతి, త్రాగునీరు, శాశ్వత, మొబైల్ టాయిలెట్లు, లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పేర్కొన్నారు. పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని, జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్ల వద్ద తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. చేపట్టిన పనులను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, పటిష్ట నిఘా ఉంచుతామని వివరించారు. భక్తులు సౌకర్యవంతంగా పుణ్యస్నానాలు పూర్తి చేసుకునేలా పోలీసు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీలు రాజేష్ మీనా, సాయికిరణ్, డిపివో శ్రీనివాస్, ఈఈ ఆర్‌డబ్ల్యూఎస్ సందీప్, బాసర ఆలయ ఈవో విజయ రామారావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సామాజిక సేవకుడు - పకృతి ప్రేమికుడు - గంగయ్య





## సమాజ సేవలోనే ఆనందం

**నేరడిగొండ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి) :** అడుగు తీసి అడుగు వేస్తే స్వార్థంతో ఆలోచిస్తున్న సమాజం,? వేలాది రూపాయల వేతనం ఇచ్చిన కమిట్మెంట్ తో పనిచేయకుండా కాలం వెళ్లదీస్తున్న ఉద్యోగులున్న కాలం,? ఉపాధి హామీ హరితహారం కార్యక్రమంలో వేతనాలు ఇచ్చి వృక్షమిత్రాలను నియమించిన చావు బతుకులను చూస్తున్న మొక్కలు ఏం చేస్తే నాకేం వస్తుంది. ఎందుకోసం నేనేం చేయాలి అనే భావం బలపడుతున్న ఇట్లాంటి కాలంలో నిస్వార్థంగా నయా పైసా ఆశించకుండా ఎలాంటి స్వలాభా పేక్ష లేకుండా కుప్టి గ్రామానికి చెందిన కొయ్యడి గంగయ్య యాదవ్ బతుకుదెరువు కోసం చిన్న కిరాణా కొట్టును నిర్వహిస్తూ నిబద్ధత గల సామాజిక సేవకుడిగా ఉదయం ఐదు గంటలకు లేచిన వెంటనే తన దినచర్య గా కుప్టి బస్టాండ్లో బస్ షెల్టర్ లను ముందుగా శుభ్రం చేసి తన కిరాణా కొట్టుకు వెళ్తారు.అక్కడ వీలు చిక్కించుకుని గత 11 సంవత్సరాలు గా మొక్కలు నాటుతూ వాటిని పెంచుతున్నారు.ఆయన నాటిన మొక్కల్లో రావి జువ్వి మర్రి వేప సుబాబుల్ తో పాటు పండ్ల మొక్కలు కూడా నాటి వాటిని పెంచుతున్నారు. అవి ఇప్పుడు ఏపుగా పెరిగి కుప్టి బస్టాండ్లో వేసవిలో నీడనిచ్చి ప్రయాణికుల సేద తీరుస్తున్నాయి. దాదాపు ఆయన ఇలా 300 మొక్కలు నాటి వాటిని పెంచి పకృతి ప్రేమికులుగా నిలుస్తున్నారు. అంతేకాకుండా వేసేవిలో ప్రయాణికుల దప్పిక తీర్చడానికి చలివేంద్రాలు కూడా నడపడం ఆయనకు అలవాటు దాతల సాయంతో కూర్చోవడానికి 10 కుర్చీ బల్లలు కూడా ఏర్పాటు చేశారు. కుప్టి బస్టాండ్ నుంచి ప్రతి రోజు కుప్టి, కుమారి, గాజిలి,గాంధారి, తర్ణం, కౌఠ, రాం పూర్, దేమ్మ తదితర గ్రామాల నుంచి వివిధ పనులరీత్యా వందలాదిమంది నిర్మల్ అదిలాబాద్ నిజామాబాద్ వెళుతుంటారు. కానీ ఇక్కడ ఎక్స్ప్రెస్ బస్సులు ఆపకపోవడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులను చూసి ప్రజా ప్రతినిధుల అధికారుల సహకారంతో ఎక్స్ప్రెస్ బస్ స్టాప్ ఏర్పాట్లు కీలక పాత్ర పోషించారు. గత ఆరు సంవత్సరాలుగా ఉగాది పర్వదినాన ఉగాది పచ్చడి ఉచితంగా పంపిణీ చేస్తారు. ఆయన బతుకుదెరువు కోసం 2010 వరకు గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ పని చేస్తూ రోజు తాను తెలం గాణ ఉద్యమ వార్తలు చూసేవాడినని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కావాలని తనకు బలమైన ఆకాంక్ష ఉండేదని ఈ ఆకాంక్ష నెరవేర్చడంలో కెసిఆర్ పాత్ర బలమైనదని అప్పటినుంచి వారు తనకు ఇష్టమైన నాయకులుగా మారారని చెప్పుతూ తాను తన స్వగ్రామానికి తిరిగి వచ్చిన తర్వాత పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నానని అదే కృతజ్ఞత భావంతో మే 14/05/ 2015 నుంచి జూన్ 02/06/ 2015 వరకు( 18) రోజులు కుప్టి అమరవీరుల స్తూపం నుంచి తెలంగాణ భవన్ వరకు పాదయాత్ర చేసి కెసిఆర్ ను కలిశారు.కలిసి వారి మెప్పు పొందారు. వారి మీద ప్రేమతో కెసిఆర్ మినీ పార్కుగా నామకరణం చేసి ప్రతి ఏడు మొక్కలు నాటుతూ, వాటిని నీళ్లు పోస్తూ బతికించడంతో అవి ఎదిగి ఆ ప్రాంతంలో ఆకు పచ్చదనంతో అందాలు విరజింపుతున్నాయి. ఈ సందర్భంగా (ప్రజాజ్యోతి ప్రతినిధి)ఇలా సామాజిక కార్యకలాపాలు ఏమి ఆశించకుండా ఎందుకు చేపడుతున్నారని ప్రశ్నించగా మనుషులు ప్రతి దాంట్లో స్వార్థం వెతుకుతున్నారని కానీ తాను అలా భావించకుండా మానవ జీవితాన్ని సార్థకం చేసుకోవడానికి కొద్దిగా నైనా తన వంతుగా మానవ మనుగడకు ఆక్సిజన్ అందించే చెట్లు దైవంతో సమానమని భావించి వాటిపై ప్రేమతో వాటిని నాటితో బతికిస్తున్నానని అంతేకాకుండా తనకు వీలు పడే సమయాన్ని సామాజిక సేవకు వినియోగిస్తున్నానని మొక్కల్లోనే దైవాన్ని చూసుకుంటున్నానని ఆయన అన్నారు తనకు ఇష్టమైన నాయకుడు కేసీఆర్ పేరు ఏర్పాటుచేసిన మినీ పార్క్ ను ఒక్కసారైనా వారు దర్శించాలని తన కోరికని వారు దర్శిస్తే తన జీవితం ధన్యమవుతుందని అన్నారు. వారి సామాజిక సేవను పలువురు అభినందిస్తున్నారు.

# సీసీ కల్వట్ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



**నేరడిగొండ ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి) :** నేరడిగొండ మండలంలోని పెద్దమ్మ రోడ్డు వాగుపై 20 లక్షల రూపా యల వ్యయంతో సీసీ కల్వట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే కల్వట్ నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది.అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సజన్,మాజీ జడ్పీటీసీ జహీర్,మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, నానక్ సింగ్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాలలో పీఎంకేవీవై శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



**మంచిర్యాల, 26, ఫిబ్రవరి (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాలలో ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీ వై ) - స్కిల్ ఇండియా మిషన్ 4.0 కింద ఉచిత శిక్షణ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్ వై. రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా 3 నెలల వ్యవధి గల క్రింది కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. సీఎన్‌సీ ఆపరేటర్ (టర్నింగ్) ఎలక్ట్రికల్ వెహికిల్ సర్వీస్ టెక్నీషియన్ ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణత సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్‌బుక్, విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడేటా మరియు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. పీఎంకేవీ వై శిక్షణ కోర్సుల నమోదు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో జరుగుతుందని, దరఖాస్తుల స్వీకరణకు చివరి మార్చి 3, 2026 కాగా, శిక్షణ తరగతులు మార్చి 4, 2026 నుంచి ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. అలాగే శిక్షణ సమయంలో ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా ఉండనుందని తెలిపారు. వివరాలకు 8639864021, 8919743479 నంబర్లను సంప్రదించ వచ్చని తెలిపారు. అర్హత గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ ఐటీఐ మంచిర్యాల ప్రిన్సిపల్ కోరారు.

# విశ్వ స్వచ్ఛంద సంస్థల దినోత్సవం సందర్భంగా ఫుడ్ ప్యాకెట్ పంపిణీ



**మంచిర్యాల, 26, ఫిబ్రవరి (ప్రజాజ్యోతి) :** విశ్వ స్వచ్ఛం ద సంస్థల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్ ఏరియాల్లో సేవా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా బస్టాండ్, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని నిరుపేదలకు ఫుడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ ఫుడ్ ప్యాకెట్లను శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేదలకు చేసే సేవను ఒక సంకల్పంగా తీసుకుని సామాజిక ప్రగతికి బాటలు వేసే రోజులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. యాచకులు, నిరుపేదలను సమాజంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు విరివిగా ఆదుకోవాలని, యాచకులు--నిరుపేదలు లేని భారతదేశ నిర్మాణం కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ పార్టీలు, సమాజంలోని మేధావులు సమిష్టిగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సేవా కార్యక్రమాన్ని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గజెల్లి వెంకటయ్య నిర్వహించారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు ఆహ్వానం

–జిల్లాషెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి కజ్జం ఉమాపతి

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి ) నాగర్ కర్నూల్ జిల్లాలో 2026–27 విద్యా సంవత్సరానికి "బెస్ట్ అవైలబుల్ స్కూల్స్" ఎంపిక కోసం అర్హత కలిగిన ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి



కజ్జం ఉమాపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఎంపిక ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొంది కనీసం 6 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ప్రైవేట్ పాఠశాలలు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ లేదా సెంట్రల్ బోర్డు గుర్తింపు పొందివుండాలి. గత 5 సంవత్సరాలలో 7వ మరియు 10వ తరగతుల్లో కనీసం 90 శాతం ఉత్తీర్ణత శాతం నమోదు చేసి ఉండాలి. అలాగే 50 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు.పాఠశాలలలో విశాలమైన తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, విద్యార్థులకు తగిన సౌకర్యాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధనా సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది ఉండాలని నిబంధనలు పేర్కొన్నాయి. ఆసక్తి మరియు అర్హత కలిగిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తమ సంబంధిత ధృవపత్రాలతో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయం, ఎస్–1, కలెక్టరేట్ సముదాయం, రెండవ అంతస్తు, నాగర్ కర్నూల్ లో మార్చి 25లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక జిల్లా కలెక్టర్/చైర్మన్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారానిర్వహించబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి ప్రకటనలో వెల్లడించారు.

## వనపర్తి 13వ వార్డులో పుట్టింటి సారె సందడి

మాతృత్వానికి మమతా వందనం పుట్టింటి సారెతో సంతోష వేడుక

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): వనపర్తి పట్టణం 13వ వార్డులో పురుడు పోసుకున్న ఆడపడుచులకు



"పుట్టింటి సారె" కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ బొడ్డుపల్లి పరశురాం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలకు ఉత్సాహభరిత వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా సారె అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ బొడ్డుపల్లి పరశురాం మాట్లాడుతూ, వార్డులోని గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం, క్యాల్షియం, ఐరన్ మాత్రలు వంటి అవసరమైన ఆరోగ్య సేవలు సక్రమంగా అందించాలని అంగన్వాడీ సిబ్బందిని కోరారు. తల్లులు, శిశువుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని సూచించారు. పురుడు పోసుకున్న పదిమంది ఆడపడుచులకు కౌన్సిలర్ బొడ్డుపల్లి పరశురాం, ఆయన సతీమణి పద్మ పుట్టింటి సారెను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ సతీమణి సరిత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం సతీమణి, అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్ ఆయమ్మ, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల కేంద్రాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు

ప్రశాంతంగా పరీక్షల నిర్వహణకు పోలీసుల సమగ్ర ఏర్పాట్లు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా రెండవ సంవత్సరం పరీక్ష నిర్వహణ నేపథ్యంలో టౌన్‌లోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పరిశీలించారు. పరీక్ష కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను ఎస్పీ స్వయంగా



పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు. పరీక్ష కేంద్ర పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో సెక్షన్ 144 అమలు చేయడం, అనధికార వ్యక్తులు గుంపులుగా గుమికూడకుండా చర్యలు తీసుకోవడం, మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై కఠిన నిబంధనలు అమలు చేయాలని సూచించారు. అలాగే పరీక్ష సమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని ట్రాఫిక్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా సహకరించాలని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశాంత వాతావరణాన్ని కాపాడాలని, అపోహలు లేదా రూమర్లను నమ్మవద్దని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో అందుబాటులోకి సిటీ స్కాన్ సేవలు

**ఆస్పత్రుల అభివృద్ధిపై కలెక్టర్ దృష్టి**
**జీజీహెచ్‌లో క్రమశిక్షణకు కట్టుదిట్టం**
**బయోమెట్రిక్ హాజరు అమలు**
**రోగులకు ఇబ్బందులు లేకుండా చర్యలు**
**జీజీహెచ్ తనిఖీ చేసిన కలెక్టర్**

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం ఆయన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్), మాతా శిశు ఆస్పత్రి (ఎంసిహెచ్)లను సందర్శించి పలు విభాగాల పనితీరును, నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి జీజీహెచ్‌లో పనిచేస్తున్న సిబ్బంది ప్రతి ఒక్కరికీ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతిరోజూ హాజరు నివేదికలను సమర్పించాలని ఆస్పత్రి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో క్రమశిక్షణతో



సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**సిటీ స్కాన్ విభాగం త్వరితగతిన ప్రారంభం**

జీజీహెచ్‌లో సీటీ స్కాన్ యంత్రం ఏర్పాటు కోసం నిర్మాణంలో ఉన్న భవన పనులను పరిశీలించిన కలెక్టర్, పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం సిటీ స్కాన్ కోసం రోగులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, ఈ సదుపాయం ప్రారంభమైతే ప్రజలకు దూరాభారం తగ్గుతుందని తెలిపారు. అలాగే ఆస్పత్రి ప్రాంగణంలో సదరం శిబిరం నిర్వహణ కోసం నిర్మిస్తున్న నూతన భవనాన్ని మోడల్‌గా తీర్చిదిద్దాలని, వికలాంగులకు అనుకూల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. సీసీ రోడ్డు పనులను పరిశీలించి, రోగులు, వారి బంధువులు ఇబ్బందులు పడకుండా మౌలిక వసతులు మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

**ఎంసిహెచ్‌లో చిన్నపిల్లల వార్డు తనిఖీ**

ఎంసిహెచ్‌లోని చిన్నపిల్లల వార్డును సందర్శించిన కలెక్టర్, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే వెంటిలేటర్ సదుపాయాన్ని స్వయంగా పరిశీలించారు. వెంటిలేటర్‌ను సమర్థంగా సద్వినియోగం చేసుకుని చిన్నారులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సూచించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు



చేసిన ఎన్ఆర్‌సీ విభాగాన్ని కూడా తనిఖీ చేసి, అందిస్తున్న సౌకర్యాలపై రోగులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

**ఎస్సీ హాస్టల్ నిర్మాణ పనుల పరిశీలన**

వనపర్తి జిల్లా కేంద్రంలోని పీర్లగుట్టలో నిర్మాణంలో ఉన్న నూతన ఎస్సీ హాస్టల్ భవన పనులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు సమకూర్చాలని, మార్చి 10వ తేదీ లోపు పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని గుత్తేదారుకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ మల్లికార్జున్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల ఆవరణలో స్కూల్ నిర్మాణం వద్దు

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి విద్యార్థుల వినతి – కలెక్టర్‌కు ఫోన్‌లో వివరించిన మాజీ మంత్రి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): మెడికల్ కళాశాల ఆవరణలో యంగ్



ఇండియా స్కూల్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని రద్దు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని గురువారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, భవిష్యత్తు తరాలకు మెరుగైన వైద్య సేవలు, అవసరమైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో 51 ఎకరాల స్థలాన్ని మెడికల్ కళాశాలకు కేటాయించారని గుర్తుచేశారు. అయితే ఇటీవల ప్రభుత్వం అదే ఆవరణలో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం కోసం 8 ఎకరాల స్థలం కేటాయించి పనులు ప్రారంభించిందని పేర్కొన్నారు. మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఇతర నిర్మాణాలు చేపడితే ఆసుపత్రి విస్తరణ, హాస్టల్ సదుపాయాలు, విద్యా వసతుల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు, సిబ్బందికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. విషయాన్ని గమనించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంటనే జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా అప్పట్లో 51 ఎకరాల స్థలాన్ని మెడికల్ కళాశాల కోసం కేటాయించారని గుర్తుచేశారు. కళాశాల ప్రమాణాల పెంపుకు అడ్డంకులు కలగకుండా స్కూల్ నిర్మాణానికి ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలని సూచించారు. సమస్యను పరిశీలించి పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు మాజీ మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల అశోక్, హేమంత్ ముదిరాజ్, నీలస్వామి, మహేశ్వర్ రెడ్డి, స్టార్ రహీమ్, వెంకట్ సాగర్, చిట్యాల రాము, మంద రాము తదితరులు పాల్గొన్నారు.

## మఖ్తల్ లో వాహన చోదకులకు ఉచిత కంటి వైద్య శిబిరం

రోడ్డు ప్రమాదాల నివారణలో కీలక పాత్ర డ్రైవర్లదే: ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలు తమ తమ కుటుంబంలో




ఒకరిని కూలిపోయి తీవ్ర మనస్థాపానికి గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇకపై అలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు ప్రమాదాలు నిర్వారించాలంటే డ్రైవర్లకు కంటి పరీక్షలు ఎంతో ముఖ్యమని మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ పోలీసులు చేపట్టిన 'Arrive Alive' 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మఖ్తల్ ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది.




ఈ శిబిరంలో మఖ్తల్ ప్రాంతానికి చెందిన సుమారు 80 మంది ఆటో, టాక్సీ డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. డ్రైవర్లకు చూపు సమస్యలు ఉన్నాయా లేదా అనే అంశంపై వైద్యులు సమగ్ర పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సూచనలు అందించారు. కంటి చూపు సరిగా లేకపోతే రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశముందని కావున డ్రైవర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా మఖ్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ డ్రైవర్లు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముఖ్యంగా కంటి పరీక్షలను నిరంతరం చేయించుకోవాలని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటిస్తూ, మద్యం సేవించి వాహనం నడపకూడదని, వేగ పరిమితులను పాటించాలని, సీటు బెల్ట్ మరియు హెల్మెట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,ఏఎస్ఐ శంకరయ్య, కంటి వైద్య నిపుణులు శంకర్, పోలీసు సిబ్బంది మనోహర్ రెడ్డి, నరేష్, మహేష్,చైతన్య,వైద్య సిబ్బంది మరియు డ్రైవర్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు ప్రారంభం

పడమటి అంజన్న ఆలయంలో జనసేన పార్టీ మణికంఠ గౌడ్,నేతలు ప్రత్యేక పూజలు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): గురువారం నుండి దేశవ్యాప్తంగా జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు ప్రక్రియ ప్రారంభం కానుండడంతో జనసేనపార్టీ అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్,మహబూబ్ నగర్



పార్లమెంటరీ ఇంచార్జ్ ముమ్మా రెడ్డి ప్రేమ్ కుమార్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లాలోని నారాయణపేట, మఖ్తల్ నియోజకవర్గాలలో వివిధ మండలాలలో మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్,రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంలో రాష్ట్ర యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ఉద్యమి కార్యక్రమం ఒక మహోన్నతమైన కార్యక్రమం దేశం లో ఎక్కడ లేని విధంగా పార్టీ కోసం పని చేసే జనసైనికులకు అనుకోకుండా ఆపద జరిగిన మృతి చెందిన సమయం లో వాళ్ల కుటుంబ సభ్యులకు ఎంతో కొంత ఆసరాగా ఉండాలని మేలు జరగాలని ఈ ఉద్యమి సభ్యత్వాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి జనసైనికుడు 400 రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల రూపాయలు ఇన్స్యూరెన్స్ ఆ కుటుంబానికి ఇవ్వడం జరుగుతుంది మరియు ఆక్సిడెంట్ లో చిన్న చిన్న గాయాలు తగిలితే 2 లక్షల వరకు జనసైనికుడి ఆస్పత్రి ఖర్చులు ఇవ్వడం జరుగుతుంది, కావున ప్రతి ఒక్కరు జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు నచ్చిన వారు పార్టీ సభ్యత్వం తీసుకోవాలని నారాయణపేట జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని తీసుకెళ్తాం అని ఆయన అన్నారు. ఈ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం నేటి నుండి మార్చ్ 10 వ తేదీ వరకు ఉంటుంది ఈ సభ్యత్వాలను చేసే వాలంటీర్లకు లింక్ ఇవ్వడం జరిగింది. వారిని మా అధినేత పవన్ కళ్యాణ్ ఒక గొప్ప ఆలోచనతో మూడు పేర్లతో నామకరణం చేశారు. ఉద్యమి అంటే సభ్యత్వం తీసుకునే వారు సాధక్ అంటే సభ్యత్వం చేసే వారిని ప్రదాత అంటే పార్టీ కి బలంగా అన్ని విధాలుగా పార్టీ కోసం పని చేసే వారిని ఇలా మూడు రకాలుగా మా అధినేత నామకరణం చేశారు. జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకోవాలనుకునేవారు ఈ క్రింది నంబర్లను సంప్రదించండి 8498920204, 9177718380, 7036981199 మీ పేరు వివరాలు తెలియజేసి జనసేన పార్టీ సభ్యత్వం స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన జనసేన నాయకులు – రామన్ గౌడ్, గౌడి బాల్ రాజ్ రెడ్డి శివ ప్రసాద్ ఉమేష్, శివ, పవన్, కె ప్రవీణ్, విజయ్ కుమార్,రవి కుమార్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతగా వనపర్తి జట్టు

వనపర్తి కబడ్డీ జట్టుకు కలెక్టర్ అభినందనలు.. క్రమశిక్షణే విజయ రహస్యం: కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో వనపర్తి జిల్లా జట్టు విజేతగా నిలవడం జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన విజేత జట్టు సభ్యులు గురువారం కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించి కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన కొనసాగిస్తే మరింత ఉన్నత స్థాయికి



చేరుకోవచ్చని సూచించారు. రాష్ట్ర స్థాయిలో సాధించిన విజయం అభినందనీయం అని పేర్కొంటూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ రాణించేందుకు అవసరమైన ప్రోత్సాహం, మార్గదర్శకత్వం అందించేందుకు జిల్లా పరిపాలన సిద్ధంగా ఉందని తెలిపారు. కబడ్డీ క్రీడాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గతేడాది మూలమల్ల కబడ్డీ



బృందానికి రూ.3.50 లక్షలతో తన నిధుల నుంచి మ్యాట్‌ను అందజేసిన విషయం విదితమే. ఆ సదుపాయం వల్ల క్రీడాకారులకు మెరుగైన సాధన వాతావరణం కలిగిందని తెలిపారు. జట్టు సభ్యులు మాట్లాడుతూ, ములమల్ల గ్రామంలో కబడ్డీ సాధనకు అవసరమైన సదుపాయాలు కల్పించినందుకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ సహకారంతోనే రాష్ట్ర స్థాయిలో విజయం సాధించగలిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ సుధీర్ రెడ్డి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి కురుమయ్య, పద్మా రెడ్డి, కోచ్‌లు, క్రీడాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా చాహత్ బాజ్ పాయ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్ పాయ్‌ను కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, పలువురు జిల్లా అధికారులు, తహసిల్దార్లు నూతన కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించేందుకు కలెక్టరేట్ ప్రాంగణానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కి అదనపు కలెక్టర్, అధికారులు ఘనంగా స్వాగతం పలికి పూల మొక్కలు పుష్పగుచ్చాలను అందించారు. జిల్లా కలెక్టర్ గా కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పని చేసిన స్నేహ శబరిష్ బదిలీపై మహబూబాబాద్ జిల్లాకు కలెక్టర్ గా వెళ్ళగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా ఉన్న చాహత్ బాజ్ పాయ్ హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి





**పరకాల, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి):** పరకాల వ్యవసాయ మార్కెట్ నందు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి .గురువారం పరకాల వ్యవసాయ మార్కెట్ యందు ఆర్ ఓ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి మరియు 5000 మెట్రిక్ టన్నుల గోదాం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మౌలిక వసతులు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. మార్కెట్ యార్డులో తాగునీటి సౌకర్యం కోసం ఆర్ఓ ప్లాంట్, గోదాం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టమన్నారు.

## చిన్నారిని పూజను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోగురువారం ఉబ్బని నర్సయ్య కూతురు పూజ నూతన వస్త్ర ఫలా పుష్పలంకరణ కార్యక్రమంలో పాల్గొని మాజీ రాష్ట్రమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు చిన్నారి ని ఆశీర్వదించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో సారి(చీర) ని గిఫ్ట్ గా ఇచ్చిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, ఐత రామ్ చందర్, మేకల మహేష్, గజావెల్లి ప్రసాద్, ఉబ్బని కుమార్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, పీరని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు వినతి పత్రం

**– మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్**



**నర్సంపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేసిన మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ నర్సంపేట నియోజకవర్గం లో రైతు సోదరులు 68 వేల ఎకరాలలో పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడానికి నర్సంపేట నియోజకవర్గంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్ కి వినతి పత్రం అందజేసిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు భూంపెల్లి దేవేందర్ రావు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా

# చాహత్ బాజ్‌పాయ్ నియామకం



**హనుమకొండ ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్గా ఐఏఎస్ అధికారి చాహత్ బాజ్‌పాయ్ నియమితులయ్యారు. ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా విధులు నిర్వహిస్తున్న ఆమెను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసి హనుమకొండ జిల్లా కలెక్టర్గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు హనుమకొండ కలెక్టర్గా కొనసాగిన స్నేహ శబరిష్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్గా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో చాహత్ బాజ్‌పాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అదనపు బాధ్యతలు కూడా చాహత్ బాజ్‌పాయ్ కలెక్టర్ హోదాతో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్గా కూడా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు. దీంతో జిల్లా పరిపాలనతో పాటు నగర అభివృద్ధి కార్యక్రమాలపై సమన్వయం మరింత బలపడనుంది. పరిపాలనా అనుభవం చాహత్ బాజ్‌పాయ్ ఇప్పటికే పలు కీలక హోదాల్లో పనిచేసి పరిపాలనా అనుభవాన్ని సంపాదించారు. నగరాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుధ్య నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో ఆమె తీసుకున్న నిర్ణయాలు మంచి ఫలితాలను ఇచ్చినట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. జిల్లా అభివృద్ధిపై దృష్టి హనుమకొండ జిల్లాలో సాగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, ఆదాయ శాఖ పరిపాలన, భూ సమస్యల పరిష్కారం, పరిశ్రమల ప్రోత్సాహం, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై ఆమె ప్రత్యేక దృష్టిసారించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా ప్రజల నుండి వచ్చే వినతులు, ఫిర్యాదుల పరిష్కారంలో వేగం పెంచే దిశగా చర్యలు తీసుకునే అవకాశముంది. పరిపాలనా మార్పులు రాష్ట్ర ప్రభుత్వ తాజా బదిలీలతో హనుమకొండ జిల్లాలో పరిపాలనా మార్పులు చోటుచేసుకున్నాయి. కొత్త కలెక్టర్ బాధ్యతల స్వీకరణతో జిల్లా అభివృద్ధికి మరింత ఊపు నందుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మద్యం సేవించి వాహనం నడపొద్దు



**దామెర, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరం మాత్రమే కాదు, చట్టపరంగా కూడా నేరమని దామెర ఎస్సై అశోక్ తెలిపారు. గురువారం దామెర మండలంలో అవగాహనా కార్యక్రమం చేపట్టారు. మద్యం ప్రభావంలో డ్రైవింగ్ చేస్తే నిర్ణయశక్తి తగ్గిపోవడంతో రోడ్డు ప్రమాదాల ప్రమాదం పెరుగుతుంది. అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు తరచూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. జరిమానాలు, లైసెన్స్ సస్పెన్షన్, జైలు శిక్ష వంటి కఠిన చర్యలు ఉంటాయన్నారు. రోడ్డు భద్రతా- ప్రమాదాల నివారణ అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం మరియు వాహనదారులలో రవాణా నియమాలపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా తెలంగాణ పోలీసులు ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దామెర ఎస్.ఐ. కొంక అశోక్ గారు మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల గురించి, వాటి వల్ల కలిగే నష్టాల గురించి వివరించినారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే మోటార్ వెహికల్ చట్టం ప్రకారంగా చర్యలు తీసుకుంటామని తెలిపినారు. వాహనాలు నడిపే వ్యక్తులు తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, ప్రజలందరూ అర్రైవ్ అలైవ్ – 2026 కార్యక్రమంలో పాల్గొని రోడ్డు భద్రతా- ప్రమాదాల నివారణ పై అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు.

# మద్యం సేవించి వాహనం నడపొద్దు

## నూతన వధువరులను ఆశీర్వదించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలోబోరిగాం సుధాకర్ కూతురు సుప్రియ – విష్ణు కుమార్ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చీరె ని గిఫ్ట్ గా ఇచ్చిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. మైలారం గ్రామానికి చెందిన తాళ్ల నరసింహారెడ్డి కుమారుడు అశోక్ రెడ్డి సుస్మిత వివాహం విఆర్ గార్డెన్ కృష్ణాపురంలో నిర్వహించగా కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి వివాహ సందర్భంగా బహుమతులను అందించారు. అలాగే మహబూబ్నగర్ గ్రామంలో లక్కం కుమార్ హారిక హరీష్ ల వివాహ వరంగల్ గార్డెన్లో నిర్వహించగా కార్యక్రమానికి హాజరై సారే బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి, బొమ్మరబోయిన మహేష్, చెడుపాక కుమార్, గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, కోలా సంపత్, ఐత రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పోగులకొండ వేణును పరామర్శించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి





**రాయపర్తి ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోబీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స తీసుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని గురువారం పరామర్శించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఎండీ అక్బర్, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, ఉబ్బని కిషోర్, మహేందర్, ఐత సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ నెరవేర్చాలని ఉద్యమకారుల డిమాండ్

**ఎమ్మెల్యేకు వినతి పత్రం**



**ఆత్మకూరు, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఉద్యమ కారులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి హనుమకొండ క్యాంప్ ఆఫీస్ లో వినతి పత్రం అందచేశారు. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ 2023 శాసనసభ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీల నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గం లోని తెలంగాణ ఉద్యమకారులు వినతి పత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఇర్సడ్ల సదానందం, సందెల సునీల్, మాజీ కార్పొరేటర్ ల్యాదల్ల బాలు, గుర్రం రఘు, ప్రభాకర్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు ఎండి బాబు మియా(చిరు), లక్కర్స్ లింగమూర్తి, ఉద్యమకారులు పాల్గొన్నారు.


## హనుమకొండ కోర్టుకు బాంబు బెదిరింపులు.. కలకలం



**హనుమకొండ, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ సుబేదారి ప్రాంతంలోని హనుమకొండ కోర్టుకు బాంబు బెదిరింపులు రావడంతో గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గతంలో కూడా పలుమార్లు ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. తాజాగా అందిన సమాచారంతో అప్రమత్తమైన పోలీసులు వెంటనే కోర్టు భవనంలో ఉన్న న్యాయవాదులు, సిబ్బంది, ప్రజలను బయటకు పంపించి భద్రతా చర్యలు చేపట్టారు. సుబేదారి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కోర్టు పరిసరాలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. బాంబు స్క్వాడ్ సిబ్బంది ప్రత్యేక పరికరాలతో కోర్టు ప్రాంగణాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఏదైనా అనుమానాస్పద వస్తువు ఉందా అనే దానిపై అధికారులు పరిశీలిస్తున్నారు. బెదిరింపుల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో కోర్టు పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

## మార్కెట్ అభివృద్ధి పనులకు శ్రీకారం

**– సునీల్‌ను సన్మానించిన ఏఎంసీ పాలకవర్గం**





**పరకాల, ఫిబ్రవరి 26, (ప్రజాజ్యోతి) :** పరకాల వ్యవసాయ మార్కెట్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మార్కెట్ అభివృద్ధి, సదుపాయాల మెరుగుదలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి హాజరైన పరకాల మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునిల్‌ను మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, వైస్ చైర్మన్ మారపెల్లి రవీందర్ (బుజ్జన్న)తో పాటు పాలకవర్గ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డులు అభివృద్ధి చేయడమే ధ్యేయం

**• వార్డు కౌన్సిలర్లతో కలిసి వార్డుల పర్యటన • ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**





**నర్సంపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట మున్సిపాలిటీలోని వార్డులు అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని నర్సంపేట మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీలక్ష్మీరామానంద్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు, 30వ వార్డు, 6వ వార్డుల కౌన్సిలర్లు బాణాల ప్రసన్న-శ్రీనివాస్, మాదాసి రవి, పున్నం నరసింహారెడ్డి గురువారం ఉదయం పర్యటించిన ఛైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రధాత దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు 22వ వార్డు, 30వ వార్డు తోపాటు 6వ వార్డులో పర్యటించి వార్డుల సమస్యలను తెలుసుకుంటూ వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు,ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఎండాకాలంలో నీటి కొరత రాకుండా అవసరమైన దగ్గర బోర్లు వేయించడం జరుగుతుందని, అసంపూర్తిగా ఉన్నటువంటి మురుగునీటి కాలువలను నిర్మించి వార్డులలో ఎలాంటి సమస్య లేకుండా చూస్తామని, అదేవిధంగా సీసీ రోడ్ల నిర్మాణము చేసి పారిశుధ్య సమస్య లేకుండా నిరంతరము వార్డులో మున్సిపల్ కార్మిక సిబ్బందితో పరిష్కరిస్తామని, ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి సంబంధించిన స్థలంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సహకారంతోటి మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణం త్వరలో చేయబట్టబోతున్నామని, అదేవిధంగా వార్డులకు అవసరమైన పనులను ముందుండి చేయించి వార్డుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, వార్డు ఆఫీసర్స్ చకిలం నాగరాజు, గుగులోతు శ్రీకాంత్, వేమా సూర్యనారాయణ, మున్సిపల్ జవాన్ దేగల కుమార్, బోడ మొగిలి, ఎలక్ట్రిషన్ డిపార్ట్మెంట్ గంట రామిరెడ్డి, వాటెన్ సెక్షన్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్, వాటర్ లైన్మెన్ రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపెల్లి శ్రీనివాస్, కోల చరణ్, కోల వెంకటేశ్వర్లు, మైబు పాషా,కొప్పు అశోక్,పోతిరెడ్డి నరసింహారెడ్డి,గడ్డం శ్రీనివాస్,ధోని చేరాలు,కుచన రాజు,కొప్పు రాజు,పోగుల ప్రభుదాస్,బాణాల రమేష్,తాండ్ర అశోక్,మడికొండ రంజిత్,బోడ సునీల్,అనపర్తి సతీష్,గడ్డం ప్రవీణ్,అగరపు సారయ్య,తదితరులు పాల్గొన్నారు..

# ఇంటర్ పరీక్షలో మాల్‌ప్రాక్టీస్ కలకలం

**ముగ్గురు విద్యార్థులు డిబార్ !**



**పర్వతగిరి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని పీఎం శ్రీ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించిన ఇంటర్మీడియట్ సెకండియర్ తెలుగు పరీక్షలో ఘోరమైన మాల్‌ప్రాక్టీస్ వెలుగుచూసింది. పరీక్ష హాల్‌లోనే చీటింగ్‌కు పాల్పడిన ముగ్గురు విద్యార్థులను అక్కడికక్కడే బయటకు గెంటి, నిబంధనల ప్రకారం డిబార్ చేసినట్లు డీఐఈఓ శ్రీధర్ సుమన్ స్పష్టం చేశారు. డీఐఈఓ వివరాల ప్రకారం, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా, ముగ్గురు విద్యార్థులు అనుచిత మార్గాల్లో సమాధానాలు రాయడానికి ప్రయత్నిస్తున్నట్లు పట్టుబడ్డారు. వారి వద్ద నిషేధిత చిట్‌లు, రాసిన నోట్లు లభించడంతో పరీక్ష నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘించినట్లు తేలింది. దీంతో ఎలాంటి సడలింపులు ఇవ్వకుండా వారిని పరీక్షా హాల్ నుంచి బయటకు పంపించి, వారి పరీక్షను రద్దు చేసి డిబార్ శిక్ష విధించారు. పరీక్షలు ప్రశాంతంగా సాగేందుకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినప్పటికీ, కొందరు విద్యార్థులు భవిష్యత్తును తాకట్టు పెట్టేలా చీటింగ్‌కు పాల్పడడం ఆందోళన కలిగిస్తోందని అధికారులు పేర్కొన్నారు. ప్రతి హాల్‌లో ఇన్విజిలేటర్లను నియమించి నిఘా కొనసాగించినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా ప్రవర్తించిన వారిపై ప్రత్యేక నిఘా పెట్టి పట్టుకున్నామని వెల్లడించారు. డీఐఈఓ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో మాల్‌ప్రాక్టీస్‌కు తావు లేదు. నిబంధనలు ఉల్లంఘిస్తే భవిష్యత్తు నాశనం చేసుకునే పరిస్థితి తప్పదు. ఇకపై ఇలాంటి చర్యలపై మరింత కఠినంగా వ్యవహరిస్తాం అని స్పష్టం చేశారు. అదే విధంగా పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ, అనవసర గుంపులు కూడకుండా పోలీసులు కఠిన భద్రతా చర్యలు చేపట్టారు. విద్యాశాఖ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో పరీక్షలు సజావుగా సాగుతున్నాయని తెలిపారు.

# రైతుకు ఏది భరోసా!?

- మూడు నెలలు గడుస్తున్న అందని భరోసా నిధులు
- డిసెంబర్లోనే విడుదల కావలసిన డబ్బులు
- 15 రోజులు దాటిన రైతుల ఖాతాల్లో పడని నిధులు
- మున్సిపల్ ఎన్నికల రాకతో మరింత జాప్యం..
- భరోసా కోసం ఎదురుచూపులు చూస్తున్న రైతన్న

**యాసంగి సీజన్ రైతు భరోసా కోసం అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు యాసంగి సీజన్ ప్రారంభంపై మూడు నెలలు గడిచి పోతున్న ఇప్పటివరకు రైతు భరోసా విడుదల అందకపోవడంతో రైతన్న ఆందోళన చెందుతున్నాడు.**

ఆలేరు, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి: యాసంగి సీజన్ రైతు భరోసా కోసం అన్నదాతలు ఆశగా ఎదురుచూస్తున్నారు యాసంగి సీజన్ ప్రారంభంపై మూడు నెలలు గడిచి పోతున్న ఇప్పటివరకు రైతు భరోసా విడుదల అందకపోవడంతో రైతన్న ఆందోళన చెందుతున్నాడు. వాస్తవానికి డిసెంబర్లోనే ఈ డబ్బులు రైతుల ఖాతాలో జమ అవ్వాల్సి ఉంది. కానీ ఇప్పటివరకు కాసేపు మున్సిపల్ ఎన్నికల హడావుడిలోనే ప్రభుత్వం రైతు భరోసా గురించి పట్టించుకోలేదు అయితే పంచాయతీ ఎన్నికలకు ముందు రైతు భరోసా డబ్బులు అందుతాయని రైతులు ఆశించారు. కానీ వారికి నిరాశే ఎదురైంది పంచాయతీ ఎన్నికలు ముగిశాయి అలాగే ఇటీవల మున్సిపల్ ఎన్నికలు కూడా ముగియడంతో ఇప్పటికీ రైతు భరోసా పడలేదు దీంతో రానున్న మండల జిల్లా పరిషత్ ఎన్నికల వరకైనా భరోసా నిధులు పడతాయా లేదా అనే చర్చ రైతుల్లో మొదలైంది. రైతు భరోసా డబ్బులు సకాలంలో ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేయకపోవడంతో రైతుల తీగ ఇబ్బందులు పడుతున్నారు. పంటలు వేయడానికి ముందే గత ప్రభుత్వం




పెట్టుబడి సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది దీంతో రైతులు ఆ డబ్బులను డ్రా చేసుకొని పెట్టుబడికి సహాయం చేసేవారు దీంతో రైతులకు ఎంతో కొంత పెట్టుబడి సాయం అందడంతో హర్షించేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం రెండు సీజన్లో కూడా సరైన సమయానికి రైతు భరోసా నిధులు ఖాతాల్లో జమ చేయకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. పంటలు వేసి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు రైతు భరోసానిధులు జమ కాకపోవడంతో ప్రభుత్వం పై అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**పోయిన సీజన్కు ఆలస్యమే:**

రైతులకు పెట్టుబడి సాయం అందించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ఆలస్యమే చేస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏ సీజన్లో సకాలంలో డబ్బులు విడుదల చేయడం లేదు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆయంలో పంటలు వేసే సమయానికి ముందే రైతు ఖాతాలో పెట్టుబడి సాయం జమ అయ్యేది. కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు సమయానికి రైతు భరోసా పడడం లేదు.

**ఎన్నికల సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్న ప్రభుత్వం:**

రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేయడానికి ప్రభుత్వం ఎన్నికల సాకులు చెబుతూ తప్పించుకుంటుందని రైతులు ఆరోపించుతున్నారు. డిసెంబర్ నెలలో రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయాల్సి ఉన్నప్పటికీ అప్పుడు పంచాయతీ ఎన్నికలకు సాకుగా చెబుతూ నిధులు జమ చేయలేకపోయరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . పంచాయతీ ఎన్నికలు ముగిసిన తర్వాత జనవరిలో చమ చేయవలసి ఉండగా అప్పుడు మున్సిపల్ ఎన్నికలు ఉన్నాయని సాకులు చెబుతూ మున్సిపల్ ఎన్నికలు పూర్తయ్యాక కూడా రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయడం లేదు. మళ్లీ రానున్న మండల జిల్లా పరిషత్ ఎన్నికల సాకులు చెబుతూ ప్రభుత్వం కాలయాపన చేస్తాదేమో అన్న సందిగ్ధంలో రైతులు ఉన్నారు. ప్రస్తుతం ఎలాంటి ఎన్నికల కోడ్ అమలులో లేనప్పటికీ నిధులను జమ చేయడానికి ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేస్తుందో చెప్పవలసిన అవసరం ఉందని రైతులు పేర్కొంటున్నారు.

**జమ కాని 14 కోట్ల రూపాయలు:**

ఆలేరు మండల కేంద్రంలో యాసంగి పంట సాగు 12900 ఎకరాలలో చేశారు. అందులో 10712 మంది రైతులు ఉన్నారు. యాసంగికి 13,88,6300 రావాల్సి ఉన్నవి. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల అకౌంట్లో జమ చేయవలసిందిగా రైతులు కోరుతున్నారు. ఎన్నికల కోడ్ లేనప్పుడు రైతుల అకౌంట్లో డబ్బులు వేస్తే బాగుంటుంది

## సీనియర్ సిటిజన్స్ మండల కార్యవర్గం ఎన్నిక

తుంగతుర్తి, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి): సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మండల కమిటీని మండల కేంద్రంలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో గురువారం



ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆకారపు ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా చిత్తలూరి కరుణాకర్, గౌరవ అధ్యక్షుడిగా పాలవరపు సంతోష్, ఉపాధ్యక్షులుగా గునిగంటి సోమయ్య, యనగందుల సంజీవ, సహాయ కార్యదర్శులుగా తునికి సాయిలు, నాగేశ్వరరావు, కోశాధికారిగా తల్లాడ కేదారి, కార్యవర్గ సభ్యులుగా పాలకుర్తి ఎల్లయ్య, గుద్దేటి దాసు ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గుడుగుండ్ల విద్యాసాగర్, శంకరయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్ రెడ్డి, గుంటకండ్ల ముకుందారెడ్డి, సురేందర్ రెడ్డి, లింగారావు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

కోదాడ టౌన్,ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి): ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి అని వ్యవసాయ కార్మిక సంఘం మహిళా నాయకురాలు వేలది పద్మావతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల పరిధిలోని దొరకుంట గ్రామంలోని గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి.. వారి



సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆమె మాట్లాడాతు. వెంటనే కూలి డబ్బులు అందించాలని పొద్దున ఫోటో సాయంత్రం ఫోటో రద్దు చేయాలని పని ప్రదేశాలలో త్రాగు నీరు, టెంట్, మెడికల్ కిట్లు సదుపాయాలు కల్పించాలని అదేవిధంగా వి బి జి రామ్ జి చట్టాన్ని వెంటనే రద్దు చేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మెట్లు గద్దల నాగమణి,పాలడుగు భవాని,విజయమ్మ , మెట్లు కూలీలు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి సందర్శన

### మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్

తుంగతుర్తి, ఫిబ్రవరి 26,(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వెంపటి గ్రామ ప్రాథమిక పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య గురువారం





ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, ఆహారం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు విధానాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో మమేకమై వారి చదువు, ఆరోగ్యం గురించి ఆరా తీశారు. పోషకాహారం సక్రమంగా అందించాలని, శుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థుల సంక్షేమమే తమ లక్ష్యమని సర్పంచ్ తెలిపారు. గ్రామంలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## చిన్నారులకు ఆశీర్వాదం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రంలోని చౌడంపల్లి గ్రామానికి చెందిన బొల్లు వెంకటరెడ్డి కుమార్తె శబరి గార్డెన్లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట వెంకటరెడ్డి, కొండపాకని గూడెం ఉప సర్పంచ్ మేక వెంకట్ రెడ్డి, వెంకటరెడ్డి, యాదిరెడ్డి, మారం చంద్రారెడ్డి, మారం నర్సిరెడ్డి, పరమేశ్ పాల్గొన్నారు.



## ఎలక్షన్‌లో పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి అలవెన్స్ ఇవ్వాలి

గుండాల, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): గుండాల మండలంలో నిర్వహించిన పోలింగ్ బూత్‌లలో పనిచేసిన సిబ్బందికి ఇప్పటివరకు అలవెన్స్



సర్పంచ్ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించిన గ్రామపంచాయతీ సిబ్బందికి అలవెన్స్ చెల్లించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో దాదాపు నాలుగు రోజుల పాటు వివిధ గ్రామాల అందకపోవడం పట్ల గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.సిబ్బందితో పనులు చేయించుకొని, అనంతరం“నిధులు లేవు”అంటూ అలవెన్స్ ఇవ్వకుండా ఎంపీడీవో చేతులు దులుపుకోవడం తగదని సంఘం నాయకులు విమర్శించారు.ఇప్పటికే తక్కువ జీతాలతో పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ఎన్నికల విధులకు గాను ఇవ్వాల్సిన భత్యం నిలిపివేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు.ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకుడు ఇటుక్యాల పరశురాములు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా,స్పందించిన కలెక్టర్ గ్రామపంచాయతీ నిధుల నుంచే అలవెన్స్ చెల్లించాలనే ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.2000 చొప్పున చెల్లించాలని సూచించినట్లు సమాచారం.అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, పనిచేసిన సిబ్బందికి అలవెన్స్ విడుదల చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## మంద కృష్ణన్న పోరాటంతో కర్ల లలితమ్మకు ప్రభుత్వ ఉద్యోగం

కోదాడ టౌన్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి): దయానందరాణి , ఎమ్మార్వో వజిద్ అలీ " కర్ల లలితమ్మ " కి





కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ గురైన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గత 100 రోజులుగా అనేక దశల వారీగా నడిపిన ఉద్యమ ఫలితంగా అలాగే రాజ్యాంగబద్ధంగా ఉన్న అనేక వ్యవస్థలను కదిలించిన ఫలితంగా కర్ల లలితమ్మ కి ప్రభుత్వ లభించింది. నేడు కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ మరియు ఎస్సీ డిప్యూటీ డైరెక్టర్ ఎం.ఆర్.పి.ఎస్ నాయకుల సమక్షంలో ఉద్యోగ నియామక పత్రం అందజేశారు.
కర్ల లలితమ్మ కి షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖలో ఉద్యోగం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కర్ల లలితమ్మ మాల్ ఎమ్మార్పీఎస్అధినేత " మంద కృష్ణ మాదిగ " కి కృతజ్ఞతలు తెలిపారు.ఉద్యోగ నియామకం పత్రం అందించిన ఆర్డీవో, ఎస్సీ డిడి, డిడి ఎమ్మార్వో గార్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.గోవిందు నరేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సూర్యాపేట జిల్లా ఇన్చార్జి ఏపూరి రాజు మాదిగ మాల్ ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా కన్వీనర్, ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, యలమర్తి రాము, వడ్డేపల్లి కోటేష్ , ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి , ఎంఎస్ఎఫ్ జిల్లా మరియు మండల అధ్యక్షులు , పట్టణ నాయకులు పాతకోట్ల నాగరాజు , బచ్చలకూరి ప్రసాద్ , సిద్దెల శ్రీను, లంజపల్లి శ్రీను, పిడమర్తి చిన్న వెంకట్రావు, మల్లెపంగు సూరి, గుడిపాటి కనకయ్య, కొండపల్లి సూర్యప్రకాష్, ఆకారపు కొండలు, పందింటి నవీన్, యలమర్తి ఉపేందర్, కర్ల శివ , కర్ల ప్రేమ్ , కర్ల కమల్, దాసరి రవి, కందుకూరి ఉపేందర్, రోహిత్ , అవినాష్ తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్‌లో గుండాల కానిస్టేబుల్ ప్రతిభ

గుండాల, ఫిబ్రవరి 25 (ప్రజా జ్యోతి): రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 4వ పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్





కమ్మంపాటి ప్రశాంత్ గౌడ్ విశేష ప్రతిభ కనబరిచారు. జూడో విభాగంలో రజత పతకం, రెజ్లింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించాడు. సైబరాబాద్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో రెండు విభాగాల్లో పతకాలు సాధించి మండలానికి గౌరవం తీసుకొచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్, ఎస్ఐ తేజం రెడ్డి మరియు సహచర సిబ్బంది ప్రశాంత్ గౌడ్‌ను అభినందించారు. పోలీస్ విధులు నిర్వహిస్తూ క్రీడల్లోనూ ప్రతిభ చాటడం అభినందనీయమని అధికారులు పేర్కొన్నారు. జాతీయ స్థాయికి ఎంపికయ్యారు.

## అమ్మనబోలు, షాపల్లి గ్రామ సభలో ఏకగ్రీవ బెల్టు షాపుల నిషేధం

నార్కట్ పల్లి, ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి): మండలంలోని అమ్మనబోలు, షాపల్లి గ్రామంలో నేటి నుండి బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తూ గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామంలో అక్రమంగా నడుస్తున్న మద్యం బెల్ట్ షాప్ ల వల్ల యువత చెడు అలవాట్లకు లోన్ అవుతున్నారని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచులు కొంపెల్లి సైదులు, ఏర్పుల మంజుల స్వామి వాళ్లకం మండలి సభ్యులతో మాట్లాడారు. గురువారం గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వారు మీడియాకు తెలిపారు. ఇకపై గ్రామ పరిధిలో ఎవరనైనా అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



### ఉపాధి హామీ పనులను
# పరిశీలించిన సర్పంచ్ సంగీత దిలీప్




**ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) ఫిబ్రవరి. 26** ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలోని మాక్లూర్ తండా జరుగుతున్న ఉపాధి హామీ పనులను స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచ్ సంగీత దిలీప్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత దిలీప్ ధూమ కార్యదర్శి సింగోటం కరోబార్ శీను తాండ పెద్దమనిషి అనిల్ కుమార్ పనుల ప్రగతిని ప్రత్యక్షంగా పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పని స్థలాల్లో టెంటుసదుపాయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని వారు సూచించారు వారు సూచించారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నీడ విశ్రాంతి సమయాలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. మాట్లాడుతాండాలో మనిషి నీటి కొరత లేకుండా చూడాలని వాటర్ ట్యాంక్ ని ఓవర్ ఫుల్ కాకుండా చూసుకోవాలని సెక్రెటరీ కి సూచించారు. కార్మికులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆమె అన్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరదర్శకంగా కొనసాగించాలని వారు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు యువకులు పెద్దమనుషులు పాల్గొన్నారు.

### మహిళలు సబ్సిడీ
# లోన్లను సద్వినియోగం చేసుకోవాలి



**మోర్తాడ్ ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి)** మహిళా సమాఖ్యలోని మహిళలు సబ్సిడీ లోన్లను సద్వినియోగ చేసుకొని ఆర్థికంగా ఎదగడానికి మంచి అవకాశం అని జిల్లా టీ యన్ జీ వో ఉపాధ్యక్షుడు బత్తుల మాణిక్యం అన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో గురువారం నిర్వహించిన పీఎంఫమ్ స్పాట్ రిజిస్ట్రేషన్ డీపీర్ ఎంట్రీ కే కార్యక్రమంలో లోన్స్ పై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న రూ. లక్షకు 35% సబ్సిడీ వినియోగించుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని పేర్కొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో వినియోగించుకొని ఆదాయాభివృద్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపీయం రాజయ్య జిల్లా ఏపియం రవి మోర్తాడ్ ఎపియం గంగారెడ్డి సీసీలు తడకల శ్రీనివాస్ వెన్న మురళీ మహేందర్ గాజుల శ్రీనివాస్ సరళ రాధ లక్ష్మీ లబ్ధిదారులకు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ ప్రతి ఒక్కరికి తప్పదు

– మండల విద్యాధికారి గాయత్రి వెల్లడి





**ఇందల్వాయి ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి న్యూస్ )** జీవితంలో ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదని మండల విద్యాధికారి గాయత్రి వెల్లడించారు, ఈ మేరకు ఆమె మండలంలోని మాక్లూరు తండా లోని ప్రాథమిక పాఠశాలలో చింతల సుదర్శన్ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు, జీవితంలో ప్రతి ఒక్కరు 61వ సంవత్సరం చేరుకునేసరికి పదవి విరమణ తప్పదని ఆమె వివరించారు, ఉపాధ్యాయుడు సుదర్శన్ ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని జీవితంలో మహోన్నత స్థానంలో ఉన్నారని కొనియాడారు, తమ క్లస్టర్లో సీనియర్ ఉపాధ్యాయుడుగా ఉంటూ ఏనాడు కూడా అమర్యాదగా ప్రవర్తించలేదని కొనియాడారు, ఈ సందర్భంగా తాండాకు చెందిన గిరిజనులు, ఉపాధ్యాయ సంఘాలు పదవి విరమణ పొందుతున్న సుదర్శన్ ను ఘనంగా సన్మానించారు, దంపతులిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉండడం గమనార్హం, ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘం నాయకులతోపాటు గిరిజన తాండాకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు, కార్యక్రమంలో సర్పంచ్ సంగీత దిలీప్ కుమార్, ఉప సర్పంచ్ ధూమ నాయక్, తాండ సదర్ నాయక్ రూపుల నాయక్, ఉపాధ్యాయులు పిఆర్టియు మండల అధ్యక్షులు భార్గవ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీసీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు గంగమోహన్, టపాస్ అధ్యక్షులు గంగ ప్రసాద్, వార్డ్ సభ్యులు బాలాజీ నాయక్, పండరి నాయక్ సురేష్ బాలు రామచందర్ పాఠశాల పేరెంట్స్ కం చైర్మన్ లక్ష్మి వాసు, అనిల్ నాయక్, దేవి నాయక్, రవి నాయక్, బన్సీ నాయక్, పంచాయతీ కార్యదర్శి సింగోటం, కరోబార్ శ్రీనివాస్.

### అధికారికంగా బోగు
# బండారు కార్యక్రమం: మోహన్ నాయక్



**బాన్సువాడ ఆర్‌సి ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)** సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల సందర్భంగా బోగు బండారు కార్యక్రమాన్ని ఈ నెల 27వ తేదీన బాన్సువాడ పట్టణంలోని భారత్ గార్డెన్‌లో అధికారికంగా నిర్వహిస్తున్నట్లు బంజారా నాయకులు తెలిపారు. ఈ విషయాన్ని మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుండి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, బంజారా సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరై బోగు బండారు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన సన్మార్గంలో బంజారా సోదరులు ఐక్యంగా ముందుకు సాగుతున్నారని, వారి బోధనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. జయంతి వేడుకల ద్వారా యువతలో సేవా భావం, సాంస్కృతిక పరిరక్షణ, ఐక్యత పెంపొందించడమే ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ నాయక్, ఆల్ ఇండియా జాతీయ శక్తిపీట్ ప్రధాన కార్యదర్శి బద్యా నాయక్, భాస్కర్, ప్రేమ్ సింగ్, మాజీ ఎంపీపీ పాలితే విటల్, ప్రతాప్ సింగ్,సక్రునాయక్, ఏ ఐ బి ఎస్ ఎస్ కామారెడ్డి జిల్లా ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి సాంభ్య, నరేష్ రాథోడ్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# పసిపాప హత్యపై కొవ్వొత్తుల నిరసన



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఫిబ్రవరి 26** బీబీపేట మండల కేంద్రంలో నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన దారుణ ఘటన పై బీబీపేట రజక సంఘం ఆధ్వర్యంలో క్రొవ్వతుల ర్యాలీనీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ గత నాలుగు రోజుల క్రితం నాగర్ కర్నూల్ జిల్లాలో రెండు నెలల పసి పాపను రెడ్డి అగ్ర కులాల కు చెందిన వ్యక్తులు దారుణంగా హత్య చేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. మరియు దర్శనానికి వెళ్లిన రజక కుటుంబ సభ్యుల పై దాడి చేసి, పసిపాప అని చూడకుండా తొక్కి చెప్పారు అని సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన పై తీవ్రంగా స్పందించిన బీబీపేట మండల రజక సంఘం సభ్యులు నిందితులైన రెడ్డి కులస్తులకు కఠినంగా ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిపి పేట మండల రజక సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### రానున్న బడ్జెట్లో బీసీ
# సంక్షేమానికి 50,000 వేలకోట్ల కేటాయించాలి

తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్




**మోర్తాడ్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం లో నీళ్లు, నిధులు,నియామకాలు అనే సిదాంతాముతో తెలంగాణ రాష్ట్రంను సాధించుకున్న బీసీలకు ఎక్కడ బడ్జెట్ లో బీసీలకు న్యాయం జరగలేదని గత10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాహించిన బడ్జెట్ 20% కూడ ఖర్చు చేయని గత ప్రభుత్వం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోనికి రాకున్నా ముందు కామారెడ్డి డిక్లరేషన్లో బడ్జెట్లో సంవత్సరానికి 20000 వేల కోట్లు కేటాయించారని రానున్న బడ్జెట్లో బీసీ సంక్షేమానికి 50వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోర్తాడ్ మండల కేంద్రంలోని విలేకరు సమావేశంలో మాట్లాడారు. 5 సంవత్సరాములో 1 లక్ష కోటి తోని బీసీలకు న్యాయం చేస్తామని మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చి 26 నెలలు గడిచిన గాని 2023–24 లో 20000 వేల కోట్లు కేటాయించి, 2024–25 లో 20000 వేల కోట్లు బడ్జెట్ కేటాయించి ఖర్చు చేసింది కేవలం 5000 వేల కోట్లు మాత్రమే 2024–25 లో నిరుద్యోగులకు రాజీవ్ యువ శక్తి పథకంబ్యాంకుల ద్వారా అప్పు ఇస్తమని ఇప్పటి వరకు ఉలుకు పలుకు లేకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఎందుకు బీసీ ల మీద ఇంత కక్ష్య. 60% జనాభా కలిగి ఉన్న బడ్జెట్ లో ఎందుకు ఖర్చు చేయడం లేదని కనీసం వచ్చే బడ్జెట్ సమావేశం లోపు రాజీవ్ యువ శక్తీ పథకం ద్వారా బీసీ నిరుద్యోగులకు రుణాలు ఇప్పిశిచి ఆదుకోవాలని అన్నారు. అంతే గాక రానున్న బడ్జెట్ లో బీసీల సంక్షేమనికి 50000 వేల కోట్లు కేటాయించి, బీసీసబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి మూర్తి డిమాండ్ చేసారు.

# ఉత్సాహంతో పదవి స్వీకరించిన గోనె లహరి రఘు

- మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ
- పాల్గొన్న కార్పొరేషన్ల చైర్మన్ లు తాహెర్ అనిల్
- పిసిసి ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ ఏబి చిన్న, వినయ్ రెడ్డి
- జిల్లా కాంగ్రెస్ నుండి మానాల మోహన్ రెడ్డి





**ఆర్మూర్, ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి** ఆర్మూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉత్సాహంగా పదవి బాధ్యతలు స్వీకరించిన గోనే లహరి రఘు, మున్సిపల్ కార్యాలయంలో కాంగ్రెస్ అతిరథుల మధ్య ఆమె పదవి బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు ఈరవత్రి అనిల్, తాహెర్ బిన్ హంధాన్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ మున్సిపల్ స్థానాన్ని గెలిపించుకుందని మున్సిపల్ ఎన్నికల్లో కష్టపడి పనిచేసి గెలవడంతోనే ఈరోజు మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చైర్మన్ గా పదవి స్వీకరించారు. ఆర్మూర్ ప్రజలకు సేవ చేయడానికి లహరి రఘు ముందుకు రావడం ఎంతో సంతోషం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సమక్షంలో ఎన్నో అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు చేస్తుందని అలాగే ఆర్మూర్ అభివృద్ధి కూడా జరుగుతుందని అన్నారు. ఆర్మూర్ లో కాంగ్రెస్ పార్టీ గెలవడానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి ఏ బి చిన్న, ఎంతో కృషి చేశారని అన్నారు. అనంతరం చైర్మన్ స్థానంలో లహరిని ఆమె కు కేటాయించిన గదిలో సీటు పై కూర్చోబెట్టారు. ఎంతో సంతోషంతో ఆమె ఆ స్థానాన్ని స్వీకరించారు. అలాగే మున్సిపల్ వైస్ చైర్మన్ గా కాటిపల్లి వెంకటరెడ్డి, నీ సైతం ఆయనకు కేటాయించిన సీటుపై కాంగ్రెస్ పెద్దలు కూర్చుండబెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఆర్మూర్ ప్రజలు కొత్త వారైనా మాకు అవకాశం ఇచ్చి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆర్మూర్ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని 36 వార్డుల కౌన్సిలర్లతో ప్రతి వార్డు లో సమస్యలను తెలుసుకుని అందరం కలిసికట్టుగా ఆర్మూరు అభివృద్ధికి ముందుంటామని ప్రభుత్వం నుండి వచ్చే నిధులను సక్రమంగా వాడుకుంటామని అందరం కలసి బాధ్యతలు స్వీకరించి ప్రతి ఒక్క కాలనీ అభివృద్ధిలోకి వచ్చే విధంగా నిత్యం పనులు చేయిస్తామని అభ్యర్థులు తెలిపారు. ఏది ఏమైనాప్పటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది గనుక ఆర్మూర్ అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం మావుతుంది ఈ పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

– శ్రీ ఆర్యభట జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ

– ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ అమలు

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు – జిల్లా ఎస్పీ రాజేష్



**కామారెడ్డి ప్రతినిధి ఫిబ్రవరి 26. (ప్రజాజ్యోతి)** జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కామారెడ్డి పట్టణంలోని శ్రీ ఆర్యభట జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర సందర్శించి, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి, బందోబస్తు విషయంలో ఏమాత్రం అజాగ్రత్త వహించరాదని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలను సంబంధిత అధికారులు నిరంతరం సందర్శిస్తూ, నిశితంగా పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. పరీక్షలు ముగిసే వరకు అంటే తేదీ 18-03-2026 వరకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, అక్కడ ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం నిషిద్ధమని స్పష్టం చేశారు. అలాగే కేంద్రాల వద్ద నిషేధిత వస్తువులతో తిరగడం పూర్తిగా నిషేధించబడినట్లు హెచ్చరించారు. ముఖ్యంగా పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అందరూ సహకరించాలని కోరారు.

### నిరుపేద కుటుంబానికి ఆర్థికసహాయం
## అందజేసిన ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లు



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)** బీర్కూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం తమ్మలి రేఖ కుమార్తె పెళ్లి ఖర్చులు నిమిత్తం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ పరమేష్ పంతులు వార్డ్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరిమే రఘు, మహేష్, ప్రశాంత్, మధు,శంకర్, భాస్కర్, రాహుల్, హేమద్, ఆనంద్ నవీన్ పాల్గొన్నారు.

# క్యాసంపల్లి తండాలో ఎంపీఓ త్రివేద్ విస్తృత పర్యటన






**కామారెడ్డి రూరల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** అంగన్వాడీ సెంటర్, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయం పరిశీలన -- అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష కామారెడ్డి మండలం పరిధిలోని క్యాసంపల్లి తండాలో ఎంపీ ఓ త్రివేద్ విస్తృత పర్యటన చేపట్టి గ్రామంలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా పరిశీలించారు. గ్రామ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అవసరాలను తెలుసుకుని తక్షణ పరిష్కారానికి హామీ ఇచ్చారు. మొదటగా గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించిన ఎంపీ, అక్కడ చిన్నారుల హాజరు, పోషకాహారం పంపిణీ విధానం, మెనూ అమలు, ఎత్తు--బరువు నమోదులు వంటి అంశాలను పరిశీలించారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై వివరాలు తెలుసుకుని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సేవలు అందించాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తదుపరి ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణ నాణ్యత, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై సమీక్ష నిర్వహించారు. లబ్ధిదారులకు ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పేదల గృహావసరాలను తీర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి గ్రామాభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డ్రైనేజీ వ్యవస్థ, రహదారుల పరిస్థితి, తాగునీటి సరఫరా, శుభ్రత కార్యక్రమాలు, విద్యుత్ సమస్యలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. అభివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుక్య శ్రీనివాస్, గ్రామపంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామానికి అవసరమైన నిధులు, అభివృద్ధి పనుల కోసం పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ ఎంపీ ఓ కి విజ్ఞప్తి చేశారు. ఎంపీ ఓ పర్యటనతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగం అందుకుంటాయని గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సమగ్రాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఎంపీ ఓ పిలుపునిచ్చారు.

# యూరియా రైతుల నరకయాతన



**చిన్నకోడూరు, ఫిబ్రవరి26,(ప్రజా జ్యోతి)–** పంటలకు వాడేందుకు యూరియా పొందటంలో రైతులు నరకయాతన అనుభవిస్తున్నారని భారస పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నాడు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందన్నారు. రైతులకు సకాలంలో సరిపడ యూరియా అందించకపోవటమే కాకుండా రైతు భరోసా నిధులు ఇవ్వకుండా సీఎం రేవంత్ రెడ్డి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మొన్నటికి మొన్న మంత్రుల సమావేశంలో రైతు భరోసాపై నిర్ణయం తీసుకున్నారన్న విషయం తెలిసిన రైతుల ఆశలు గల్లంతయ్యాయన్నారు. యూరియా యాపులను రద్దు చేసి రైతులకు సరిపడా యూరియాను అందించాలన్నారు. రైతు భరోసా నిధులు ఒకటి రెండు రోజులలో ఖాతాల్లో జమ చేయకుంటే ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పంట కోసం యూరియా, రైతు బంధు ఇస్తే నేడు సీఎం రేవంత్ రెడ్డి ఓట్ల కోసం మాత్రమే యూరియా, రైతు భరోసా ఇస్తున్నాడన్నారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలి

– బస్సులు లేక విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు

– బీజేపీ నాయకురాలు రచన శ్రీ



**దుబ్బాక, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):** దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు మల్లాయపల్లికి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బిజెపి నాయకురాలు కొంపెల్లి రచన శ్రీ అన్నారు. గురువారం రోజున బస్సు సౌకర్యం కల్పించాలంటూ దుబ్బాక ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రచనశ్రీ మాట్లాడుతూ వార్డుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో దుబ్బాకలో చదువుకునేందుకు వెళ్లే విద్యార్థులు కాలినడకన పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ప్రజలు దుబ్బాక,సిద్దిపెట లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. బస్సు సౌకర్యాలు కల్పించడం ద్వారా సమస్య పరిష్కారమవుతుంది అని అన్నారు. ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థుల మరియు ప్రజల ఇబ్బందులను తీర్చాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి రాజు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తా

– మిట్టపల్లి గ్రామ నూతన పాలకవర్గాన్ని సన్మానించిన టిఎఫ్‌సిసి చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్



**సిద్దిపేటఅర్బన్, ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి):–** గ్రామ అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని టి ఎఫ్ సి సి చైర్మన్ ప్రతాని రామకృష్ణ గౌడ్ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని, గ్రామ పారిశుద్ధ్య కార్మికులను సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చింతల శ్రీనివాస్ యాదవ్ తో కలిసి రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ గతంలో మిట్టపల్లి గ్రామ సర్పంచిగా పిఎసిఎస్ చైర్మన్ గా పనిచేశానని అప్పుడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపానన్నారు. నేడు ఎన్నికైన పాలకవర్గం అంతా యువతరానికి చెందిన వారు ఉన్నారని,మంచి భవిష్యత్తు ఉందని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మా తనయుడు డాక్టర్ రాకేష్ సేవలు కూడా గ్రామానికి అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పయ్యావుల రాములు,పంచాయతీ కార్యదర్శి విజయ్, నాయకులు కిషన్,జేపీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దమ్మక్కపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవం



**కొండపాక 26( ప్రజా జ్యోతి):–** మండల పరిషత్తు ఉన్నత పాఠశాల దమ్మక్కపల్లి లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల నోడల్ అధికారి విఠల్ హాజరై ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొనే ఇబ్బందులను అర్థం చేసుకుని, బాధ్యతాయుతంగా వ్యవహరించే మంచి విద్యార్థులుగా ఎదగడానికి స్వయం పరిపాలన దినోత్సవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. డీఈఓగా కళ్యాణి, ఎంఈఓగా రిషిత్, ఎంఎన్ఓగా శివాని, హెచ్ఎంగా మహేష్ బాధ్యతలు చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

## మిరుదొడ్డిలో మార్చి
# 2,3 తేదీలలో జిల్లాస్థాయి క్రీడోత్సవాలు



**మిరుదొడ్డి, ఫిబ్రవరి 26, (ప్రజా జ్యోతి ) :** మిరుదొడ్డి మండల కేంద్రంలో మార్చి 2, 3 తేదీలలో పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు జిల్లాస్థాయి క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఐలయ్య తెలిపారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడుతూ ఈ క్రీడోత్సవాలు ఎన్ వై కె మరియు నైపుణ్య యూత్ అండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. జిల్లాలోని అన్ని మండలాల నుండి పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు పేర్కొన్నారు. క్రీడల ద్వారా విద్యార్థుల క్రీడాస్ఫూర్తి, ఐక్యతాభావం మరియు ఆరోగ్య చైతన్యం పెంపొందించడం లక్ష్యమని తెలిపారు. నిర్వహించనున్న క్రీడలు వాలీబాల్ బాలురకు, కబడ్డీ బాలికలకు, 400 మీటర్ల పరుగుపందెం బాలురకు, 200 మీటర్ల పరుగుపందెం బాలికలకు. ఈ క్రీడల్లో పాల్గొనదలిచిన వారు తమ పేర్లను మార్చి 1వ తేదీ సాయంత్రం వరకు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు: 9399967330, 9502353912. జిల్లా యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ సమావేశంలో హరి, కిషన్ గౌడ్, తోపాటు తదితరులున్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

– అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఎల్ఓసీ అందజేత

– కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



**సిద్దిపేటఅర్బన్, ఫిబ్రవరి26 (ప్రజాజ్యోతి):–** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. గురువారం సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూరు గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతున్న మక్కన లక్ష్మి కి రూ. 2,50,000 ఎల్ఓసీ ను అందజేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని, కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్కటూరు గ్రామ సర్పంచ్ నరేష్, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు నాయిని నర్సింహా రెడ్డి,మేరుగు రాజు,బత్తిని వెంకటేశం మాజీ ఉప సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతపై సర్కారు నిర్లక్ష్యం

– రైతు భరోసా, బీమా ఊసేది? – ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని స్థానిక ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి విమర్శించారు. గురువారం పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'వ్యవసాయ యాంత్రీకరణ పథకం' కింద రాయితీపై యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**నాడు భరోసా.. నేడు నిరాశ**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని ఆమె గుర్తు చేశారు. ప్రస్తుత పాలనలో రైతులకు కనీస మద్దతు అందడం లేదని, సబ్సిడీల ఊసే లేదని దుయ్యబట్టారు. గతంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాలను ప్రస్తుత ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

**రాయితీ యంత్రాల పంపిణీ**

అనంతరం రైతులకు రాయితీపై అందజేసిన వ్యవసాయ యంత్రాలను స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆమె పంపిణీ చేశారు. రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు నియోజకవర్గంలోని రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

– మెదక్ జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్





**మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 26:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. నూతన కలెక్టర్ కలెక్టరేట్ కు చేరుకోగానే జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ ఓ భుజంగ రావు,మెదక్ ఆర్డీవో రమాదేవి పూలమొక్క అందించి స్వాగతం పలికారు. గురువారం మెదక్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యత చేపట్టిన కలెక్టర్ కు జిల్లా అధికారులు జిల్లా అధికారులు పూల మొక్కల తో స్వాగతం పలికి మర్యాదగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతను నెరవేర్చుతూ , ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తానన్నారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల గురించి డీఈఓ ను, ఇంటర్ విద్యాది కారిని అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్ ఓ భుజంగరావు, జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

## పదవ తరగతి మూల్యాంకల
# కేంద్రం ఏర్పాటు పట్ల పీఆర్టియు హర్షం



**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 26:** మెదక్ జిల్లా కేంద్రంలో పదవ తరగతి మూల్యాంకల కేంద్రం ఏర్పాటు పట్ల పిఆర్టియు హవేలీ ఘనపూర్ మండల శాఖ హర్షం వ్యక్తం చేసింది. మెదక్ జిల్లా ఉపాధ్యాయుల చాలా సంవత్స రాల నుండి ఉన్న కోరిక పదవ తరగతి మూల్యాంకన కేంద్రం ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం పట్ల పిఆర్ టియు హవేలీ ఘనపూర్ మండల శాఖ హర్ష వ్యక్తం చేసింది. గురువారం రోజు మండల కేంద్రంలో పిఆర్టియు రాష్ట్ర శాఖ అసోసియేట్ అధ్యక్షులు ఎల్ మల్లారెడ్డి మాట్లాడుతూ ఇంతవరకు మెదక్ జిల్లా నుండి ఉపాధ్యాయులు స్పాట్ వాల్యుయేషన్ గురించి బిహెచ్ ఇఎల్ జ్యోతి విద్యాలయంకు వెళ్లేవారని ఈ సంవత్సరం నుండి స్పాట్ వాల్యుయేషన్ మెదక్ లో ఏర్పాటు చేయడం పట్ల ఉపాధ్యాయులకు ఆ బాధ తప్పిందని వారు అన్నారు. మూల్యాంకన కేంద్రానికి కృషి చేసిన కలెక్టర్ కి మరియు మెదక్ జిల్లా విద్యాధికారి విజయకి విద్యాశాఖ అధికారులకు మరియు దీనికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావుకి, పిఆర్ టియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన. కార్యదర్శులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డికి మరియు పిఆర్టియు మెదక్ జిల్లా శాఖకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల జిల్లా బాధ్యులు త్యార్ల శ్రీనివాస్ , రాజేందర్ రెడ్డి శశి కుమార్ సుభాష్, నరేందర్ రెడ్డి లు పాల్గొన్నారు.

# ఐఓసీ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన

– పోలీస్ శాఖ ఆధీనంలో నిర్వహించబడతాయి

– జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు





**మెదక్ (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 26:** మెదక్ జిల్లా పోలీస్ శాఖకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ ) కు సంబంధించిన రెండు పెట్రోల్ బంకులు మంజూరయ్యా యని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. ఈ రెండు పెట్రోల్ బంకుల్లో ఒకటి శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో, రెండవది మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పక్కన (ఆవుసులపల్లి గ్రామ పరిధిలో) ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. శంకరంపేట్ (ఆర్) మండల కేంద్రంలో మంజూరైన పెట్రోల్ బంకు నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉండగా, గురువారం ఆవుసులపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంకుకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ రెండు పెట్రోల్ బంకులు పూర్తిగా పోలీస్ శాఖ ఆధీనంలో నిర్వహించబ డతాయని, నిర్మాణ పనులు పూర్తైన అనంతరం ప్రజలకు అందు బాటులోకి తీసుకురావడం జరుగు తుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు వెల్లడిం చారు. ఈ కార్యక్రమం లో మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, రంగానాథ్, సీఐలు జార్జ్, రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, ఆర్ఐ శైలందర్, రామకృష్ణ, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల ప్రజా బాట

– బొంతపల్లిలో రైతులతో ముఖాముఖి

– అధిక లోడ్ నివారణకు

రూ. 4 కోట్లతో రెండు 8 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్‌లు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రజా బాట పట్టారు. పటాన్ చెరు డివిజన్ విద్యుత్ ఇంజనీరింగ్ అధికారి భాస్కరరావు గురువారం ఉదయం గ్రామంలో రైతులు, ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నేరుగా రైతుల పొలాల్లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వేసవి కాలంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో పెట్టుకుని బొంతపల్లి, గుమ్మడిదల సబ్‌స్టేషన్ లో అధిక లోడ్ సమస్య తలెత్తకుండా రూ. 4 కోట్ల వ్యయంతో రెండు 8 ఎంవిఎ ట్రాన్స్‌ఫార్మర్ ల ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. రైతుల విజ్ఞప్తి మేరకు కనుకుంట పరిధిలో రూ. 15 లక్షలతో పెండింగ్‌లో ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించినట్లు వెల్లడించారు. ట్రాన్స్‌ఫార్మర్ లు లైన్ల మరమ్మతులు వేగవంతం చేసి వ్యవసాయానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని భాస్కరరావు హామీ ఇచ్చారు. సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ఏడీఈ దుర్గాప్రసాద్, బొంతపల్లి ఏఈ రవీందర్ తదితరులు, గ్రామస్తులు మరియు విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలి

మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి) పిబ్రవరి 26:** భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు నిండుగా ప్రజలపై ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం రామాయంపేట పట్టణంలోని కోమటిపల్లిలో శ్రీశ్రీశ్రీ భక్తాంజనేయ సహిత శివ పంచాయతన స్వామి దేవాలయ పున: నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తాంజనేయ స్వామి ఆశీస్సులు మెదక్ జిల్లా ప్రజలందరిపై నిండుగా ఉండాలని,అందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పద్మ దేవేందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామా యంపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, బిఆర్ఎస్ కౌన్సిలర్లు కొక్కు ప్రవీణ్, చౌదరి చరిత,మద్దెల మాధవి రమేష్,నాయకులు చౌదరి సుప్రభాత్ రావు, ఉమ మహేశ్వర్ , హస్నోద్దిన్, శ్రీకాంత్ సాగర్,శ్రవణ్ గౌడ్,పాతూరి. సాయి, శ్రీనివాస్ నాయక్, వంజరి మహేష్, పోల్కశీ నాగార్జున, రొయ్యల మధుకర్, మర్కు రాజు సాగర్, పోచమ్మల అశోక్, అల్లాడి వెంకటేష్, మేక్కొండ వంశీ సాగర్, సరాఫ్ నిఖిల్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన
# మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ పాపన్నపేట (ప్రజాజ్యోతి ) పిబ్రవరి 26 :** పాపన్నపేట్ మండలంలోని రామతీర్థం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు శ్రీశైలం వివాహం మమతతో గురువారం రామతీర్థంలో గ్రామంలో ఘనంగా జరిగిది. ఈ వివాహానికి మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మదేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, మండల నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులుఎరుకల. భూమయ్య కుమార్తె నిశ్చితార్థంకు హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,పాపన్నపేట్ సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కుమ్మరి. జగన్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్, నాయకులు సోములు, దుర్గయ్య, బాబా గౌడ్,అంటోని,మాణిక్య రెడ్డి,చంద్రశేఖర్,నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పరిగి మండల నూతన ఇంచార్జ్ ఎంఈఓగా ఎం.అంజయ్య బాధ్యతలు స్వీకారం



**పరిగి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** పరిగి మండల నూతన ఇంచార్జ్ మండల విద్యాధికారిగా ఎం.అంజయ్య నియమితులయ్యారు. ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నస్కల్‌లో గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనకు విద్యాశాఖ అదనపు ఇంచార్జ్ ఎంఈఓ బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం పరిగి మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎం.అంజయ్య మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలను స్వీకరించి అధికారికంగా జాయిన్ అయ్యారు. కార్యక్రమంలో మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది మోహన్, శ్రీశైలం, చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వెస్ట్ మారేడ్ పల్లిలోని భక్త హనుమాన్ ఆలయంలో శ్రీరామ, శివ పంచాయత్, నవగ్రహాల పునఃప్రతిష్ట కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా సనత్‌నగర్ నియోజకవర్గం జనరల్ బజార్ ఆవుల మంద ప్రాంతంలో ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవాలకు హాజరై భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తుల అనుగ్రహంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. అలాగే వెస్ట్ మారేడ్ పల్లిలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో పునర్నిర్మాణం జరిగిన పద్మశాలి కళ్యాణ మండపం పునఃప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, సమాజానికి మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం కప్‌లో ద్విగుణ విజయంతో మెరిసిన తానియా

- రెండు విభాగాల్లో ప్రథమ స్థానం
- ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘన సన్మానం



**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :** హాస్మత్ పేట్ డివిజన్ మాజీ కౌన్సిలర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మక్కల నర్సింగరావు ఆధ్వర్యంలో హస్మత్‌పేట్ మాల బస్తికి చెందిన రవీందర్, దివ్యభారతి దంపతుల కుమార్తె తానియా ఈనెల 12, 13 తేదీల్లో రంగారెడ్డి జిల్లా పరిధిలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి పవర్ లిఫ్టింగ్ మరియు వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది.రెండు విభాగాల్లోనూ ప్రథమ స్థానాన్ని సాధించి స్వర్ణ పతకాలు దక్కించుకుని అస్మత్‌పేట్‌కు కీర్తి తీసుకువచ్చింది. క్రీడాకారిణి తానియాను స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆమెను శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తానియా భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పతకాలు సాధించి ఒలింపిక్స్‌లో పాల్గొనాలని ఆకాంక్షించారు. అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, క్రీడాభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొని తానియాకు అభినందనలు తెలిపారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సిపిఐ పార్టీ నాయకుడు కే చందు యాదవ్



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** రెండవసారి తిరిగి ప్రెస్ అకాడమీ చైర్మన్ గా నియమితులైన కే శ్రీనివాస్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే చందు యాదవ్.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ శేర్లింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కే చందు యాదవ్ మాట్లాడుతూ అన్నగారిన వర్గాల సంబంధించిన నిరుపేదలు జర్నలిజం వృత్తిలో చేరి సమాజం కోసం పనిచేస్తున్న వారందరికీ అక్రిడేషన్ కార్డులు అందే విధంగా చూడాలని ఆయన కోరారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇతర సౌకర్యాలు అన్నిటిని పేద జర్నలిస్టులకు అందజేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పై సమస్యల పరిష్కారం కోసం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రయత్నం చేయాలని వారినీ ఈ సందర్భంగా సిపిఐ పార్టీ శేరిలింగంపల్లి నియోజక వర్గ కార్యదర్శి కే చందుయాదవ్ కోరారు.

## దాదాపుర్ జొన్న బండలో
# ఆదిమానవుల రాతి పనిముట్లు లభ్యం







**పరిగి, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం దాదాపూర్ గ్రామ పరిధిలోని జొన్న బండ దగ్గర నవీన శిలాయుగపు రాతి పనిముట్లు లభించాయని కొత్త తెలంగాణ చరిత్ర సభ్యుడు స్థానిక ప్రభుత్వ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయులు ఆవుటి శాంత్ కుమార్ తెలిపారు. జొన్న బండ ప్రాంతంలో నవీన శిలా యుగపు ఆదిమానవుల రాతి చేతి సుత్తి లభించింది. ఆదిమానవుడు రాతి పనిముట్లను నూరుకోవడానికి ఉపయోగించిన నూరుడు గుంతలు, సహజ సిద్ధంగా ఏర్పడిన రెండు నీటి గుంతలు ఉన్నాయి. ఈ రాత్రి పనిముట్లు సుమారుగా 40000 నుంచి 15 వేల సంవత్సరాల పూర్వం ఆదిమానవులు ఉపయోగించినదిగా గుర్తించారు. చుట్టూ గుట్టలు ఉండి ఒకప్పుడు నీరు వాగుల పారినటువంటి ఆనవాళ్లు ఈ ప్రాంతంలో ఉన్నాయి వాటికి ప్రస్తుతం రెండు కుంటలుగా ఏర్పాటు చేశారని, స్థానికుల ప్రకారం ఈ జొన్న బండపై ఒకప్పుడు చిన్న మందిరము ఉండేది ప్రస్తుతం శిథిల ఆనవాళ్లు కనిపిస్తున్నాయని ఉపాధ్యాయులు శాంత్ కుమార్ తెలిపారు. ఆదిమానవుల పనిముట్లను దైవంగా కొలిచే సాంప్రదాయం కూడా మనకు ఉంది బహుశా వాటినే ఇక్కడ దైవంగా కొలిచి ఉండవచ్చు అని, అయితే ప్రస్తుతం ఈ బండను తొలిచి రాళ్లని తీస్తున్నారు దానివల్ల చారిత్రక ప్రదేశము కనుమరుగ అయ్యే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి ఈ చరిత్రక ప్రదేశాలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలిపారు. క్షేత్ర పరిశీలనలో ఆవుటి శాంత్ కుమార్ తోపాటు భీమయ్య పాల్గొన్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీని
## సత్కరించిన ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి





**ఉప్పల్, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** ఉప్పల్ మీడియా క్లబ్ (ప్రింట్ ఌ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ) నూతన కమిటీ సభ్యులను ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి గురువారం తమ నివాసానికి ఆహ్వానించి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 సంవత్సరాల తర్వాత ఉప్పల్‌లో సీనియర్ జర్నలిస్టు వడ్డేపల్లి కిషోర్ నాయకత్వంలో తొలిసారిగా ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులను ఏకతాటిపై తీసుకువచ్చి ఐకమత్యంతో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు నూతన కమిటీ స్నేహబంధంతో సమన్వయంతో సమర్థంగా పనిచేసి మీడియా ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు రాబోయే రోజుల్లో కమిటీకి అవసరమైన సదుపాయాల కోసం ప్రభుత్వం వద్ద తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీడియా నిష్పక్షపాత ధోరణిలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ముందుండాలని పేర్కొన్నారు. మీడియా క్లబ్ చేపట్టే సామాజిక సేవా కార్యక్రమాలకు తన సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని బేతి సుభాష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బీజేపీ అధ్యక్షుడు మారినేని ఫణిందర్, ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు, ఉప్పల్ మీడియా క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

> క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు

## డ్రైవర్స్ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 26(ప్రజాజ్యోతి) :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తమ విధిగా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎల్బీనగర్ జోన్ డిసిపి అనురాధ అన్నారు.మల్కాజ్ గిరి కమిషనరేట్ సిపి సూచనల మేరకు ఆటోనగర్‌లోని టీజీఐఐసి కార్యాలయంలో నేత్రాలయ ఐ హాస్పిటల్ సహకారంతో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ వింగ్ తో కలిసి గురువారం అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ ప్రచారంలో భాగంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ జోన్ డిసిపి అనురాధ విచ్చేయగా హైదరాబాద్ లారీ అసోసియేషన్ డ్రైవర్లు,నవత ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు,వరుణ్ మోటార్స్ డ్రైవర్లు,మెకానిక్ అసోసియేషన్ డ్రైవర్ లు సుమారు120 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి డ్రైవర్ కంటి సమస్యలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు, కంటి చూపు సరిగా ఉంటేనే రోడ్లపై డ్రైవింగ్ చేసేందుకు అనుకూల వాతావరణం ఉంటుందన్నారు.ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,హెల్మెట్, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని, దీంతో కుటుంబ సభ్యులు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డు పాలు అవుతారన్నారు.ట్రాఫిక్ సిగ్నల్స్,లేన్ డిసిప్లిన్ తప్పక పాటించాలన్నారు.ఒకరి నిర్లక్ష్యం ఫలితంగా మరో కుటుంబం రోడ్డున పడకుండా ప్రతి వాహన డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. అనంతరం నేత్రాలయ వైద్యులు సిబ్బంది డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్, డిసిపి మనోహర్, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, ఏసీపీ నవీన్ రెడ్డి, వనస్థలిపురం డిఐ రాజేష్, వనస్థలిపురం ట్రాఫిక్ సిఐలు గట్టుమల్లు,శ్రీనివాస రెడ్డి, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఎస్ఐ గిరీష్ కుమార్, వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు,ఏఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు జరుగకుండా సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు





**ఉప్పల్ ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** ఉప్పల్ సర్కిల్‌లో ప్రధాన రహదారుల జంక్షన్లల్లో ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు సేఫ్టీ మార్కింగ్స్‌ను ఏర్పాటు చేయిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు 13 ప్రాంతాల లోని జంక్షన్లల్లో వీటిని ఏర్పాటు చేయనున్నట్టుగా చెప్పారు. వీటి ఏర్పాటుకు రూ.32 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలోఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రధాన రహదారులలోని జంక్షన్ల వద్ద త్వరలోనే సేఫ్టీ మార్కింగ్స్ ను ఏర్పాటు చేయించనున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. వీటి ఏర్పాటుతో ఆయా జంక్షన్లల్లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉంటాయన్నారు.

> రూ 32 లక్షల నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డి

**సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు చేసే ప్రాంతాలు..** ఉప్పల్ మాల బస్తీ జంక్షన్, మహాదేవ్ మోటార్స్, సౌత్ స్వరూప్ నగర్ జంక్షన్, వెంకటేశ్వర దేవాలయ జంక్షన్, వీటి కామాన్ జంక్షన్, రామాలయం దేవాలయ జంక్షన్, టీఎక్స్ హాస్పిటల్ జంక్షన్, మండే మార్కెట్ జంక్షన్, సత్య నగర్ జంక్షన్, ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ పాత రిజిస్ట్రేషన్ కార్యాలయ వీధి, సూర్య నగర్ జంక్షన్, దేవేందర్ నగర్ రోడ్, రేస్ కోర్స్ రోడ్ జంక్షన్ లలో సేఫ్టీ మార్కింగ్స్ ఏర్పాటు చేయనున్నారు ఈ కార్యక్రంలో లింగంపల్లి రామకృష్ణ, పాసికంటి నాగరాజు, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఈగ అంజనేయులు అల్వాల్ భాస్కర్, గౌరిగే మహేష్,బాకారం అరుణ్, బుత్కూరి మదన్ గౌడ్, బజార్ నవీన్ గౌడ్, ఢిల్లీ చంద్రశేఖర్ జిత్తు, నరేష్ కన్నా గౌడ్, రంగులు శేఖర్,వంశీ గౌడ్,శివ,చింటూ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై తక్షణ స్పందన

**– ఎమ్మెల్యే భరోసా**





**బోయిన్ పల్లి, ఫిబ్రవరి 26. (ప్రజాజ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు 7 సాయిబాబా హట్స్ ప్రాంతానికి చెందిన మోహన్‌కు ప్రభుత్వం నుంచి అందిన వైద్య సహాయంతో (నిమ్స్) ఆసుపత్రిలో మోకాలి ఆపరేషన్ విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా గురువారం ఆయన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తన ఆరోగ్యం కుదుటపడటానికి సహకరించిన ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. మోహన్ ఆరోగ్యం మెరుగుపడినందుకు సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్, "ప్రజల ఆరోగ్య సమస్యలు పరిష్కరించడం నా బాధ్యత" అని పేర్కొన్నారు.అదేవిధంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సాధకబాధకాలను ఎమ్మెల్యే స్వయంగా విని, వారి సమస్యలను సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## జాతీయ సైన్స్ (దిన) వారోత్సవాలు

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్





**ఉప్పల్ ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** విజ్ఞన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్‌లో జాతీయ విజ్ఞన దినోత్సవ వారోత్సవాలు జరుగుతున్నాయని సమన్వయ కర్తలు డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్ తెలియజేశారు. ఈనెల 25న క్విజ్ 26న పోస్టర్ ప్రదర్శన జరిగాయి. ఈనెల 28న విజ్ఞనశాస్త్ర విస్తరణలో మహిళలు అనే ఇతివృత్తంగా విస్తరణ ఉపన్యాసం ఏర్పాటు చేయబడింది. ముఖ్య అతిథిగా భౌతికశాస్త్ర సహ ఆచార్యులు డా.వై.కల్యాణ లక్ష్మి (ఉస్మానియా విశ్వవిద్యాలయం) విస్తరణోపన్యాసం జరుగుతుందని భౌతికశాస్త్ర విభాగ అధిపతి డా. వి.శ్రీనివాస రావు తెలియ పరిచారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలు విజయవంతమైనందుకు ప్రిన్సిపాల్ డా.కే .విజయ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డా.సిహెచ్.సత్యనారాయణ హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా అధ్యాపకులు డా.యమునా రాణి కే.గీత, డా.ఎ.రవి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.జి.తిరుపతయ్య, జల్దా విశ్వనాథ్ కుమార్, విజయ్ కుమార్, డా.వెంకటేశ్వర్లు, స్రవంతి, అనూరాధ, అనూష మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యం

- కాంగ్రెస్ నేత రామన్నగారి మణికంఠ గౌడ్



**మేడ్చల్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి) :** పేదవారి ఇంటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సాధ్యమని మేడ్చల్ మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నేత రామన్నగారి మణికంఠ గౌడ్ అన్నారు. మేడ్చల్ డివిజన్ పరిధిలో నిర్మించుకున్న రెండు ఇందిరమ్మ ఇండ్లను రామన్నగారి మణికంఠ గౌడ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్తగా ఇండ్లను నిర్మించుకున్న చెలిమి మల్లేష్ సుభద్ర, వినయ్, వినోద్, శ్రీలేఖ, దంపతులకు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని మణికంఠ గౌడ్ బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా మజీ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ మాట్లాడుతూ.. సొంత ఇల్లు నిర్మించుకోవాలన్న ఆశలు ప్రతి ఒక్కరికి ఉంటాయని, అయితే ఆ ఆశలు కేవలం సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని, పేదవారి జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగు నింపుతుందని తెలిపారు. 6వ వార్డుకు అడుగగానే 60 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిన డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ కు, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, హరి వర్ధన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రామన్న గారి మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. 60 ఇండ్లను పేదవారికి తన చేతుల మీదుగా అందజేయడం ఆనందంగా ఉందని మణికంఠ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మాజీ ఎంపీటీసీ రమేష్, సూరి, శ్రీనివాస్, రాములు, దర్శన్, అంజి, పంజగరి శ్రీనివాస్, మోనార్కు తదితరులు పాల్గొన్నారు.

## డెకథ్లాన్-చెన్నారెడ్డి ఎంక్లేవ్ ప్రధాన రహదారి నిర్మించండి

- అధికారులను కోరిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి
- మాజీ కార్పొరేటర్ కౌడె పోచయ్య
- పీర్జాదిగూడ 10వ డివిజన్లో అధికారులతో కలిసి రోడ్డును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు
- త్వరలో పనులు ప్రారంభిస్తామన్న డిప్యూటీ కమిషనర్ ఏ. శైలజ డీ ఈ సాయినాథ్ గౌడ్



**ఉప్పల్ ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ 10వ డివిజన్. చెన్నారెడ్డి ఎంక్లేవ్ వరకు గల ప్రధాన రహదారి అధ్వాన్న స్థితిపై పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్‌వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి మాజీ కార్పొరేటర్ కవిడె పోచయ్య తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం వారు మున్సిపల్ డీఈ (ఐజు) సాయినాథ్ గౌడ్‌తో కలిసి డెకత్లాన్ నుండి చెన్నారెడ్డి ఎంక్లేవ్ వరకు ఉన్న రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ గత కొంతకాలంగా ఈ రహదారి గుంతలమయంగా మారి ప్రయాణికులు, ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, మహిళలు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో లేదా సాధారణ సమయంలో కూడా ఈ గుంతల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించాలి సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసి స్థానిక కాలనీ వాసులకు, వాహనదారులకు ఉపశమనం కలిగించాలని తుంగతుర్తి రవి అధికారులను కోరారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఏ శైలజ డీ ఈ సాయినాథ్ గౌడ్ పనులను త్వరితగతిన చేపడతామని హామీ ఇవ్వటంతో వారికి కృతజ్ఞతలు తెలిపి తుంగతుర్తి రవిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి యాదవ్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, అమర్ సింహ రెడ్డి, రాజు, జయరాం, ప్రశాంత్, బాలకృష్ణ, రాం కుమార్, రాధే శ్యామ్, శేఖర్, శేఖర్ రెడ్డి స్థానిక కాలనీ నివాసులు పాల్గొన్నారు.





# ఇటిక్యాల ప్రజల నిరీక్షణకు తెరపడింది

రాయికల్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలంలోనిఇటిక్యాల గ్రామ ప్రజల నిరీక్షణకు తెరపడింది.గత ఏడాది కాలంగా ఇటిక్యాల గ్రామానికి కోరుట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు రాకపోకలు నిలిచిపోగా మాజీ సర్పంచులు మరిపెల్లి నారాయణ గౌడ్,సామల్ల లావణ్య వేణు,ప్రస్తుత సర్పంచ్ నీరటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తుల ప్రయాణ ఇబ్బందులను గురించి కోరుట్ల డిపో మేనేజర్ దృష్టిలో తీసుకొని వెళ్లి బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా గురువారం నుండి బస్సు సర్వీస్ సేవలు పునరుద్ధరించారు.నాయకులు చేసిన కృషి వల్ల డిపో మేనేజర్ తీసుకున్న నిర్ణయంతో ఇటిక్యాల గ్రామానికి బస్సు రాకపోకలు తిరిగి ప్రారంభం కావడం వల్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.ఈ నూతన సర్వీసు వల్ల విద్యార్థులకు,చిరు వ్యాపారులకు మరియు సామాన్య ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడనుందని గ్రామస్తులు తెలిపారు.



# పలు పాఠశాలల్లో ఎఫ్ఎల్ఎన్ సర్వే బృందం పరిశీలన

## విద్యార్థుల నైపుణ్యాల పట్ల సంతృప్తి

ఎండపల్లి, ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి:
ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి రాష్ట్ర వ్యాప్తంగా రెండవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ పునాది





అక్షరాస్యత ,సంఖ్యాశాస్త్రం సర్వే లో భాగంగా ఎండపల్లి మండలం లోని,కోడి పుంజులపల్లె,మారేడుపల్లె ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించేందుకు డిఈడి ఛాత్రోపాధ్యాయులైన వైష్ణవి, ధనుశ్రీ లు ఆయా పాఠశాలలు సందర్శించారు,ఈ సర్వే మొత్తం మూడు రోజుల పాటు నిర్వహిస్తారని తెలిపారు,వారితో పాటుగా ప్యానెల్ తనిఖీ సభ్యులు జయంత్, శ్రీనివాస్ కూడా విద్యార్థుల నైపుణ్యాలను పరీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ మండలంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని,అలాగే తొందరలో నిర్వహించబోయే (ఎఫ్ఎల్ఎస్) ఫౌండేషన్ లర్నింగ్ స్టడీ సర్వే లో కూడా మండలం ఉత్తమ ప్రతిభా కనబరచాలని దానికి అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోతి, స్వరూప,ఉపాధ్యాయులు అరుణ, రమేష్ ,సిఆర్పీ రాజారాణి లు పాల్గొన్నారు.

# పాఠశాల బస్సును ఢీకొని యువకుడు మృతి

రాయికల్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):
పాఠశాల బస్సును ఢీ కొట్టి యువకుడు మృతి చెందిన సంఘటన రాయికల్ మండలం రామాజీపేటలో జరిగింది.. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలం గుండంపెల్లికి చెందిన పుల్లూరి మధు(35) గురువారం రాయికల్ మండలంలో శుభకార్యానికి వచ్చి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా పాఠశాల బస్సును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు... సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి విచారణ చేస్తున్నారు.. బస్సు డ్రైవర్ తప్పిదమా , మృతి చెందిన యువకుడి తప్పిదమా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.



# చొప్పదండి మున్సిపాలిటీలో ప్యూరిఫైడ్ వాటర్

చొప్పదండి ,ఫిబ్రవరి 26 ( ప్రజా జ్యోతి):
చొప్పదండి మున్సిపాలిటీలో ప్యూరిఫైడ్ వాటర్ 5 రూపాయలకే 20 లీటర్ల క్యాన్ అందుబాటులో ఉందని, ప్రజలు వినియోగించుకోవాలని చైర్ పర్సన్ వద్దూరి సరిత శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాటర్ ప్లాంట్ కు ఊరిలోని మంచినీళ్ల బావి నుండి నీటిని తీసుకొని శుద్ధి చేసి ప్యూరిఫైడ్ వాటర్ అందిస్తున్నట్లు తెలిపారు. 5 రూపాయలు కాయిన్ బాక్స్ లో వేసి వాటర్ పొందాలని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ మానస గంగయ్య గౌడ్, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, పిట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలు

## రైతులకు అండగా ఉంటాం : ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

రాయికల్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి):
రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పరిశీలించారు.సుమారు 650 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దని కోరారు. అకాల వర్షాల కారణంగా జరిగిన పంట నష్టంపై జిల్లా, మండల స్థాయి వ్యవసాయ మరియు రెవెన్యూ అధికారులతో కలిసి రైతులతో చర్చించి, నష్టాన్ని అంచనా వేయించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రికి తెలియజేసినట్లు చెప్పారు. రైతులకు తగిన నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.పంట నష్టపోయిన రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో ప్రాధాన్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. రైతు భరోసా పథకం ద్వారా త్వరలోనే రైతులకు సహాయం అందుతుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేసారి రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ, రైతు భరోసా అమలు చేసిన ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు అకాల వర్షాలకు దెబ్బతినడం బాధాకరమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికే పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి రైతులకు న్యాయం చేస్తుందని ధైర్యం చెప్పారు.
కాళేశ్వరం ప్రాజెక్టు పై ఈ ప్రభుత్వం వచ్చాక రూ.33 వేల కోట్ల అసలు, వడ్డీ చెల్లింపులు చేసినప్పటికీ సంక్షేమ, అభివృద్ధి పథకాలను కొనసాగిస్తున్నామని గుర్తు చేశారు. కౌలు రైతులు, రైతు కూలీల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రామాజీపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, మండల నాయకులు కోల శ్రీనివాస్, ఏనుగు మల్లారెడ్డి, సురేందర్ నాయక్, ఉప సర్పంచ్ ఇద్దంసుధీర్ రెడ్డి, వార్డు సభ్యులు బొలిశెట్టి నారాయణ, అయిన్లేని భరత్ రెడ్డి,సూర విజయ్, నర్సా రెడ్డి, నాయకులు బేతి మోహన్ రెడ్డి,మల్లారెడ్డి,వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.





# తాట్లవాయి గ్రామపంచాయతీ ఆవరణలో వీఎస్ఎస్ కమిటీ ఎన్నికలు

రాయికల్, ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి)
రాయికల్ మండలం తాట్లవాయి గ్రామపంచాయతీ ఆవరణలో ఉమ్మడి గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో వీఎస్ఎస్ కమిటీ ఎన్నికలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి సర్పంచులు ఆకుల మల్లేశం,లావుడ్యా జ్యోతి సంతోష్,కుర్ర మల్లవ్వలు నాయకత్వం వహించారు.వీఎస్ఎస్ చైర్మన్‌గా ఆకుల శేఖర్, వైస్ చైర్మన్‌గా మాలవత్ మోహన్ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా దుంపేట మహేష్, పాలకుర్తి మహేష్, కొత్తకొండ లత–గంగాధర్, కొండవేణి సంజన–మధు, ఆకుతోట గంగారాం, ఇమ్మనేని ప్రశాంత్ రావు, బద్ది కిరణ్, నందగిరి పద్మ, నునవత్ మురళి, మూడు వినోద్, బాణావత్ స్వప్న, లావుడ్యా బక్కవ్వ, కుర్ర బీమయ్యలను ఎన్నుకున్నారు.అలాగే అన్ని గ్రామాల ఉపసర్పంచులు మారుపాక నారాయణ, మాలవత్ గణేష్,వార్డు సభ్యులు చిట్యాల గంగాధర్, పాలేపు సురేష్, కొండవేణి హేమశ్రీ, గంగాధర్, రాజోల్ల లహరి మహిపాల్, గాండ్ల లతికా అంజిత్, నూటికట్ల వెంకటి, చుక్క పెద్దులు తదితరులు హాజరయ్యారు. కార్యక్రమానికి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ విజయ్ కుమార్, బీట్ ఆఫీసర్ రమణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి తిరుమల్ నాయక్ పాల్గొన్నారు.



గ్రామ ప్రజలు మహేష్, శ్రీను, శేఖర్, సుధాకర్, నందు, శ్రవణ్, గణపతి, రమేష్, శంకర్, మహేష్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కమిటీ సభ్యులు గ్రామ అభివృద్ధి, అటవీ సంరక్షణకు కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు.

# కరీంనగర్ గుండెల్లో నిలిచినకలెక్టర్ పమేలా సత్పతి

## టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 26 (ప్రజాజ్యోతి ):
కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పమేలా సత్పతి గత రెండు సంవత్సరాలుగా సేవలందించి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన పమేలా సత్పతి బదిలీ జిల్లా ఉద్యోగులు, అధికారులు, ప్రజలను తీవ్రంగా కలచివేసిందని పిఎన్జిఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం జిల్లా కార్యదర్శి సంఘం లక్ష్మణరావుతో కలిసి ప్రకటన విడుదల చేశారు.బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి, అనాథలకు ఆదరణగా మారి, అభాగ్యులకు వివాహాలు జరిపించిన ఆమె మానవతా సేవలు చిరస్మరణీయాలని ఆయన తెలిపారు. మాట వినికిడి లోపం గలవారు, అంగవైకల్యం ఉన్నవారికి మనోధైర్యం నింపుతూ ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందించిన తీరు ప్రశంసనీయమని చెప్పారు. "ఆరోగ్య మహిళ" కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడంతో పాటు ప్రతి శుక్రవారం ప్రజాసదస్సులు నిర్వహించి సమస్యలను స్వయంగా విని పరిష్కరించడం ఆమె ప్రత్యేకతగా నిలిచిందన్నారు. ప్రభుత్వ దవాఖానాలో స్వయంగా వైద్యం చేయించుకుని శస్త్రచికిత్స చేయించుకోవడం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల గుండెల్లో విశ్వాసం నింపిన నాయకురాలని కొనియాడారు.



ఉద్యోగులు, అధికారులు, ప్రజలను సమన్వయపరుస్తూ అందరికీ అమ్మలా అనురాగం పంచిన పరిపాలన అందించారని, ఆమెను ఉద్యోగులు గుండెల్లో పెట్టుకుని పూజించేంత గౌరవాన్ని సంపాదించుకున్నారని దారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్లు వస్తారు, పోతారు... కానీ కొందరు మాత్రమే చరిత్ర సృష్టించి చరిత్రలో నిలిచిపోతారు. అలాంటి చరిత్రకారుల్లో ఒకరు కలెక్టర్ పమేలా సత్పతి" అని భావోద్వేగంగా తెలిపారు. ఇంకొంత కాలం ఆమె సేవలు జిల్లాకు లభించి ఉంటే కరీంనగర్ రూపురేఖలే మారిపోయేవని ఉద్యోగులందరి ఆకాంక్ష అని చెప్పారు.

# లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుస్తకావిష్కరణ

గంభీరావుపేట ఫిబ్రవరి 26 (ప్రజా జ్యోతి) :
గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ఘనంగా పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు 60 మంది విద్యార్థులచే రచించబడిన కవితా సంపుటి "గునుగు పూలు" పుస్తకం లింగన్నపేట పాఠశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సంటి గంగారం, బాలసాహితీవేత్త పెందోట వెంకటేశ్వర్లు, వాసరవేని పరుశరాములు, తెలంగాణ సారస్వత పరిషత్ సభ్యులు, బాల సాహితివేత్త, గరిపల్లి అశోక్ , గ్రామ సర్పంచ్, పిట్ల ఎల్లయ్య గ్రామపంచాయతీ పాలకవర్గం, పాల్గొని విద్యార్థుల కవితలను ప్రశంసించడం జరిగింది. కవులు సమాజాన్ని మేల్కొల్పేవారని, సమాజంలో ఉన్న కుళ్ళును కడిగే సబ్బు వంటిది కవిత్వమని, కవులుగా మారే వారి ఆలోచన అత్యున్నతంగా ఉంటుందని అన్నారు., భవిష్యత్తులో మంచి ఆలోచనతో ఉత్తమ కవులుగా మారి, సమాజాన్ని మార్చే కవితలు రాయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారం మరియు వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా ఇట్టి కార్యక్రమానికి మరియు పుస్తక ముద్రణకు 1975–76 లో ఇదే పాఠశాలలో 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాల్గొని, ఆర్థిక సహాయ సహకారం అందించారు. పుస్తకావిష్కరణకు తోడ్పడటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

## వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్

ఎండపల్లి, ఫిబ్రవరి 26, ప్రజా జ్యోతి:
రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలనీ వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్ తెలిపారు,జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాల మేరకు,రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన (అర్రైవ్ అలైవ్) సజీవంగా గమ్యం చేరండి ప్రచారంలో భాగంగా గురువారం రోజున ఎండపల్లి మండలంలోని గొడిసెల పేట గ్రామంలో (డిఫెన్సివ్ డ్రైవింగ్ ) ప్రమాదాలను ముందే పసిగట్టి తదనగుణంగా గమ్యం చేరడం పై నిర్వహించిన



అవగాహన కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి.ఉదయ్ కుమార్,మాట్లాడుతూ వాహనదారులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ప్రజలు తప్పకుండా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదు, వేగ పరిమితులను పాటించడం, సీటు బెల్ట్ వినియోగం,మొబైల్ ఫోన్ వాడకాన్ని నివారించడం వంటి తదితర అంశాలపై వివరించారు. అలాగే (డిఫెన్సివ్ డ్రైవింగ్ )ప్రమాదాలను ముందే పసిగట్టడం తదనుగుణంగా ప్రయాణం చేయడం ద్వారా ప్రమాదాలను ఎలా నివారించవచ్చో, ఇతర వాహనదారులను గౌరవిస్తూ సురక్షితంగా ప్రయాణించాల్సిన అవసరాన్ని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందికట్ల అమృత రాజేష్, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముందస్తు ప్రణాళికతో చదివితే విజయం బానిస అవుతుంది

## గురుకుల ప్రిన్సిపల్ స్వాతి

చొప్పదండి, ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి):
విద్యార్థులు ముందస్తు ప్రణాళికతో చదువుకుంటే విజయం బానిస అవుతుందని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల ప్రిన్సిపల్ ఎల్. స్వాతి అన్నారు. పట్టణంలోని గురుకులంలో




పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు నిజజీవితంలో రాణించాలంటే సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థి దశకు చాలా కీలకమైనదని అన్నారు. ఏకాగ్రత ఉంటే లక్ష్య సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అనంతరం గురుకుల సిబ్బందిని సన్మానించారు .ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తెలంగాణ సాంప్రదాయ బద్ధంగా ముస్తాబయి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల సీనియర్ వైస్ ప్రిన్సిపల్ స్వప్న, గురుకుల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంభోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి జవ్వాజి దేవేందర్ ,ఉపాధ్యక్షులు సంభోజి సునీల్, కార్యవర్గ సభ్యులు పిట్ట భూమయ్య గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బదిలీ

### – నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్ నియామకం



**పాల్వంచ, ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతన కలెక్టర్‌గా 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అంకిత్ నియమితులయ్యారు. ఇప్పటివరకు నిజామాబాద్ జిల్లాలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహిస్తున్న ఆయనను తాజా బదిలీలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నియమించారు. ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన జితేష్ వి. పాటిల్ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో అంకిత్ బాధ్యతలు చేపట్టనున్నారు. అక్టోబర్ 2, 1991న జన్మించిన అంకిత్, బనారస్ హిందూ విశ్వవిద్యాలయ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బి.టెక్ పూర్తి చేశారు. పరిపాలనా వ్యవస్థలో వివిధ విభాగాల సమన్వయం, స్థానిక సంస్థల పనితీరుపై పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించారు. నూతనంగా నియమితులైన కలెక్టర్ అంకిత్ త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు

### రైతులు ఇబ్బందులు

## పడవద్దనే ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్





**ఇల్లందు, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి:** గత వానకాలం సీజన్ లో పిఎసిఎస్ ఎరువుల విక్రయ గోదాం వద్ద రైతులు లైన్లు కట్టి బాగా ఇబ్బంది పడ్డారని, దానిని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు అలోచించి ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ను తీసుకురావడం జరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు అన్నారు. గురువారం ఇల్లందు మార్కెట్ యార్డ్ లో గల ఎరువులు విక్రయ గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫర్టిలైజర్ యాప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విజయవంతంగా అమలవుతుందని పేర్కొన్నారు. రైతులందరూ యూరియా విక్రయాలను యూరియా యాప్ ద్వారా చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో 24,516 యూరియా బుకింగ్స్ జరిగాయని, 1,45,000 యూరియా బ్యాగులను రైతులకు అందించామని తెలిపారు. పట్టాలేని రైతులు, కౌలుదార్ రైతులకు కూడా యూరియా యాప్ ద్వారా యూరియా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి సతీష్, ఏఈఓ బి సుమన్, రైతులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ బదిలీ

### – నూతన జిల్లా కలెక్టర్‌గా అంకిత్ నియామకం



**పాల్వంచ, ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నూతన కలెక్టర్‌గా 2019 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అంకిత్ నియమితులయ్యారు. ఇప్పటివరకు నిజామాబాద్ జిల్లాలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విధులు నిర్వహిస్తున్న ఆయనను తాజా బదిలీలలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నియమించారు. ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన జితేష్ వి. పాటిల్ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో అంకిత్ బాధ్యతలు చేపట్టనున్నారు. అక్టోబర్ 2, 1991న జన్మించిన అంకిత్, బనారస్ హిందూ విశ్వవిద్యాలయ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బి.టెక్ పూర్తి చేశారు. పరిపాలనా వ్యవస్థలో వివిధ విభాగాల సమన్వయం, స్థానిక సంస్థల పనితీరుపై పర్యవేక్షణలో ఆయన కీలక పాత్ర పోషించారు. నూతనంగా నియమితులైన కలెక్టర్ అంకిత్ త్వరలో బాధ్యతలు చేపట్టనున్నారు

## గొంపల్లిలో ఆరోగ్య శిబిరం






**చర్ల, ఫిబ్రవరి 26:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో గురువారం చర్ల(కొయ్యూరు )ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ హారిక ఆధ్వర్యంలో గొంపల్లి గ్రామం లో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ ఆరోగ్య శిబిరం లో బీపీ ,షుగర్ మొదలగు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను 42 మందిని పరీక్షించి చిరు వ్యాధులకు వైద్యం అందించారు.ఈ సందర్భగా డాక్టర్ హారిక మాట్లాడుతూ బీపీ, షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారు తప్పకుండా వ్యాయామంతో పాటు ఆహార నియమాలు పాటిస్తూ మందులు వేసుకున్నచో ఎటువంటి ప్రమాదం ఉండదని గవర్నమెంట్ హాస్పిటల్లో ఉచితంగా మందులు లభిస్తాయి కనుక ప్రతి ఒక్కరూ మందులు తప్పకుండా వాడాలని 30 సంవత్సరాల దాటిన ప్రతి ఒక్కరు బీపీ ,షుగర్ పరీక్షలు చేయించుకోవాలని ఇవి సబ్ సెంటర్ పరిధిలో ఏఎన్ ఏం లు చేస్తారు అని అన్ని రకాల రక్త పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీ హబ్ ద్వారా ఉచితంగా చేస్తారని ఈ అవకాశం అందరు ఉపయోగించుకోవాలని రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం,నీరసం ఉంటే తెమడ పరీక్షలు చేయించుకోవాలని ఈ పరీక్షలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉచితం గా చేస్తారని ఎండాకాలం ప్రారంభమైనందున ఎక్కడికి వెళ్ళిన మంచి నీటిని వెంట తీసుకొని వెళ్లాలని మధ్యాహ్న కాల సమయంలో బయటకు వెళ్లకపోవడం మంచిదని ఎక్కువగా నీటిని, ద్రవపదార్థాలు తాగుతూ ఉండాలని, ఎవరికైనా వడ దెబ్బ తగిలిందని అనుమానం వస్తె వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, హెల్త్ అసిస్టెంట్ జోగమ్మ, స్వరాజ్య లక్ష్మి,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు 'కళ్యాణ' కానుక

### – యామిని కుటుంబానికి లబ్ధి
### – చెక్కు పంపిణీ చేసిన తహసీల్దార్, సర్పంచ్



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి :** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వం అందిస్తున్న 'కళ్యాణ లక్ష్మి' పథకం కొండంత అండగా నిలుస్తోందని నేలకొండపల్లి తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రాజారాంపేట గ్రామానికి చెందిన బండ్ల యామినికి మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కును ఆమె తల్లి బండ్ల తిరుపతమ్మకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి అందజేశారు.

**భరోసా కల్పిస్తున్నాం**

ఈ సందర్భంగా రాజారాంపేట సర్పంచ్ రాయపూడి రామారావు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. ఆడబిడ్డల పెళ్లిళ్లు భారం కాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో చెక్కు మంజూరు కావడం పట్ల లబ్ధిదారుల కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు మధుసూదన్, రమాదేవి, కాంగ్రెస్ నాయకులు చిట్టూరి అచ్చయ్య, బండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కళ సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### – ఇందిరమ్మ ఇండ్లతో లబ్ధిదారులల్లో సంతోషం: ఎమ్మెల్యే





**ఇల్లందు, ఫిబ్రవరి 26, ప్రజాజ్యోతి:** పేదల కళ సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల వల్ల లబ్ధిదారులల్లో సంతోషం వ్యక్తమవుతుందని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో కొలువుతీరిన ప్రజా ప్రభుత్వం మాటలతో కాలయాపన చేయకుండా చేతల్లో ప్రతి ఒక్క హామీని చేసి చూపించడం జరుగుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరో మూడు దఫాలు ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రాచకొండ సత్యవతి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, వైస్ చైర్మెన్ పెండేల రాజు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, కౌన్సిలర్లు పాబోలు స్వాతి, సైదుమియా, అజ్మీర వంశీ, రాధ కమల్ కోరి, గొపగాని రాజు, రేఖ స్వరూప రవిశంకర్, గందె పద్మ సదానందం, మెరుగు కార్తీక్, రంప రమ్య జాన్సన్, నీరుడు ఉపేంద్ర శీవలాల్, సోనిభాయ్ సుదర్శన్ కోరి, యండి జాఫర్, నీలపు రమేష్, కొర్లపాటి కిరణ్, సిహెచ్ శృతి రమేష్, స్థానిక నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పందిళ్ళ వెంకటేశ్వర్లు, మేకల మల్లేష్ యాదవ్, పల్లెర్ల చంద్రశేఖర్, గంజి శంకర్, జగన్నాథం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ ద్వితీయ భాషా పరీక్ష

### – జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు

**పాల్వంచ ,ఫిబ్రవరి 26 ప్రజా జ్యోతి** జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా గురువారం ద్వితీయ భాషా (తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, జీఎఫ్‌సీ) థియరీ పరీక్ష ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లాలో మొత్తం 37 పరీక్షా కేంద్రాలలో పరీక్షలు నిర్వహించగా సాధారణ విభాగంలో 6,743 మంది, వృత్తి విద్యా విభాగంలో 1,895 మంది విద్యార్థులు కలిపి మొత్తం 8,638 మంది విద్యార్థులకు ఉండగా , అందులో సాధారణ విభాగంలో 6,622 మంది, వృత్తి విద్యా విభాగంలో 1,822 మంది కలిపి మొత్తం 8,444 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వెల్లడించారు. సాధారణ విభాగంలో 121 మంది, వృత్తి విద్యా విభాగంలో 73 మంది కలిపి మొత్తం 194 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒక మాల్ప్రాక్టీస్ కేసు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నమోదు చేయబడినట్లు తెలిపారు .పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు, తదుపరి రోజు పరీక్షలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి తెలిపారు. ప్రశ్నాపత్రాల భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలీసు బందోబస్తు, ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు క్రమబద్ధంగా నిర్వహించబడినట్లు తెలిపారు.

### ఆదివాసీ గిరిజన ప్రజల ప్రాణాలతో

## చెలగాటం ఆడుతున్న జామాయిల్ కర్ర కాంట్రాక్టర్లు

### – కాంట్రాక్టర్ల ధన దాహానికి నేలకొరుగుతున్న గిరిజన బిడ్డలు
### – రోడ్డున పడుతున్న ఆదివాసీ కుటుంబాలు – కరెంట్ హై టెన్షన్ వైరు తగిలి వారం వ్యవధిలో మరో ఆదివాసి గిరిజన బిడ్డ మృతి

**పాల్వంచ, ఫిబ్రవరి 26,ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పూసుగుడెం , సారపాక జామాయిల్ కర్ర కాంట్రాక్టర్ ధన దాహానికి బలైన గిరిజన ఆదివాసీ బిడ్డ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం మూక మామిడి ఎర్రప్ప గుంపు లో జామాయిల్ కర్ర నరుకుతున్న క్రమంలో కరెంటు హై టెన్షన్ వైరు తగిలి చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన మడవి బుద్ర అనే ఆదివాసి గిరిజనుడు మృతి చెందడం పలువురుని కంటతడి పెట్టించింది, జామాయిల్ కర్ర కాంట్రాక్టులు ధన దాహానికి గిరి పుత్రుడు మృతి చెందటం పలువురుని బాధిస్తుంది, ఇలా అమాయకులైన ఆదివాసి గిరిజనుల కు డబ్బు ఆశ చూపించి వారికి ఎటువంటి రక్షణ పరికరాలు, ఇన్సూరెన్స్ కట్టకుండా ఇష్టానుసారంగా ఎవరు మరణిస్తే మాకేంటి మాకు డబ్బు వస్తే చాలు అన్న రీతిలో వ్యవహరిస్తున్న జామాయిల్ కర్ర కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు, గత నాలుగు రోజులు కింద ఇల్లందు సమీపంలో కరెంటు హై టెన్షన్ వైరు తగిలి ఆదివాసి గిరిజనుడు మృతి చెందిన విషయం మరువక ముందే మరో ఆదివాసీ గిరిజనుడు మృతి అనేది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారుల నిర్లక్ష్యపు వ్యవహార శైలికి అద్దం పట్టే విధంగా ఉందని చెప్పవచ్చు, ఎవరి ప్రాణాలు ఎలా పోతే మాకేంటి కర్ర కాంట్రాక్టర్లు ఇచ్చే నెలవారి మామూళ్ళు , జీతాలు మాకు వస్తున్నాయిగా అన్న రీతిలో వ్యవహరిస్తున్న సంబంధిత శాఖల అధికారులు అంటూ పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా ఆ శాఖ అధికారులు, సబ్ కాంట్రాక్టర్లు జామాయిల్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోకపోవటానికి కారణాలు ఏంటి.? అని ప్రశ్నిస్తుంది, మృతి చెందిన ఆదివాసి గిరిజనుడు కుటుంబానికి న్యాయం జరుగుతుందా లేదా అనే సందేహం స్థానిక ప్రజలలో వ్యక్తం అవుతుంది...? ఇప్పటికైనా సంబంధిత అధికారులు కర్ర కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని మృతి చెందిన ఆదివాసి కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని పలువురు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

### హైకోర్టు తీర్పు గౌరవిస్తూ వెంటనే

## ఉద్యమకారులకు ఇంటి స్థలాలు ఏర్పాటు చేయాలి

### – వేంసూరు మండలం ఉద్యమకారులు



**వేంసూరు ఫిబ్రవరి 26 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆలస్యం జరిగిన సందర్భాలలో ఉద్యమకారులు హైకోర్టు ను ఆశ్రయించడం జరిగినది.సంగతి తెలిసిందే ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు అనుకూలమైన తీర్పు వచ్చింది. కావునా ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల స్తూపం వద్ద రాష్ట్ర కమిటీ నాా రెడ్డి, బండి అంజిరెడ్డి ,కిన్నెర వెంకటేశ్వరరావు, గుంట్రు రామకృష్ణ, నాఖ హాబీబ్ రామలక్ష్మి, మేడా విజయ్ బాబూ, వాసందాసు ఇనంపూడి ప్రభాకర్ గార్ల అధ్యక్షతన అమరులకు నివాళులు అర్పించడం జరిగినది. సహకరించిన ప్రభుత్వానికి వివిధ రాజకీయ పార్టీలు, స్వచంద సంస్థలకు, హైకోర్టు న్యాయమూర్తులకు సత్తుపల్లి వేంసూరు ఉద్యమ కారులు తరుపున తరుపున ధన్యవాదములు తెలియజేస్తున్నాము అని చెప్పారు ఈ కార్యక్రమం లో బండి అంజిరెడ్డి,మేడ విజయబాబు, జంజునూరు శివ గౌడల్లి మోహన్ రావు, మిరియాల రవి బోయ ప్రసాద్ మొదలైన వారు పాల్గొన్నారు.

### రామాలయ ధ్వజస్తంభ

## ప్రతిష్టలో పాల్గొన్న మట్టా






**సత్తుపల్లి ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని తాళ్లమడ గ్రామంలో గల రామాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట గురువారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైన వారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముల వారి ఆశీస్సులు గ్రామం మొత్తం,అందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు,నాయకులు,కమిటీ సభ్యులు ఉన్నారు.


### అయ్యప్ప స్వామి ప్రత్యేక పూజలలో

## మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్



**సత్తుపల్లి ఫిబ్రవరి26(ప్రజా జ్యోతి)** శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రత్యేక పూజా కార్యక్రమంలో గురువారం సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహనా బేగం, కమల్ పాషా సత్తుపల్లి పట్టణ శివారు జేవిఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఈరోజు ఉదయం అయ్యప్ప స్వామివారికి పంచామృత అభిషేకం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దంపతులు, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు హకీంపాష, విరివాడ నాగభూషణం. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి అమరలింగేశ్వర రావు మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో సత్తుపల్లి పట్టణాన్ని అత్యంత సుందరంగా, అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఆలయ కమిటీ తరఫున చైర్మన్ దంపతులను మరియు కౌన్సిలర్స్ ని స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ గౌరవాధ్యక్షులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ, కోశాధికారి గుండు ఉమామహేశ్వరరావు, ఉపాధ్యక్షులు దురిసేటి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పోలిశెట్టి శ్రీ శివకుమార్, నడిపల్లి రామారావు, భక్తులు పాల్గొన్నారు..

### వదువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్



**వేంసూరు ఫిబ్రవరి 26(ప్రజా జ్యోతి)** మండలంలో వెంకటాపురం గ్రామానికి చెందిన ఏసు వెంకటేశ్వరరావు కుమార్తె నిశ్చితార్థ వేడుకలో కాబోయే వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమం వేంసూరు మండలం కాంగ్రెస్ నాయుకులు, గ్రామ కాంగ్రెస్ నాయుకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

మొదటిపేజీ తరువాయి..

ఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. న్యాయవాది వినోద్ హిందుస్థానీ దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందిం చిన కమిషన్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశాన్ని నిరాకరించడంతో పాటు రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొక్కడంతో ఆ శిశువు మరణించింది. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపడుతూ న్యాయవాది కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీసు స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి అధికారులు నిరాకరించారని ఆరోపించారు. పోలీసులు రాజ్యాంగ రక్షణలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించారని కమిషన్ గుర్తించిందన్నారు. నిందితులను అరెస్టు చేయడం, విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతో పాటు పరిహారం అందించాలని కమిషన్ పేర్కొందని వివరించారు.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగే ప్రక్రియలో రాజకీయ పలుకుబడి అడ్డంకి



కాకూడదని నిర్ధారించడానికి కమిషన్ జోక్యం ఒక కీలక ముందడుగు అన్ని వినోద్ హిందుస్థానీ పేర్కొన్నారు. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ క్రమంలో కుమ్మెర ఘటనపై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దేవాలయ పూజారి పెద్ద సాయిలు యాదవ్ సాక్ష్యం ప్రకారం... చిలకేశ్వర మౌనిక, చంద్రకళ అలియాస్ చాకలి కర్రెమ్మ, భౌరమ్మ కుమ్మెర మల్లన్న దర్శనం కోసం వచ్చిన టైంలో రద్దీ ఎక్కువగా ఉందని.. ఆ సమయంలో వారు బారికేడ్ దాటటానికి ప్రయత్నించారని.. క్యూ లైన్ లో వెళ్లమని చెప్పినందుకు తన బావ కొడుకు గణెళిశ్ కు ఫోన్ చేసి పిలిచిందని తెలిపారు. భౌరమ్మ బావ కొడుకు చాకలి గణెళిష్ కుమ్మెర గ్రామం వార్తలు అనే వాట్సప్ గ్రూప్ లో శ్రీనివాస్ రెడ్డి గురించి అశ్లీల ఆడియో పోస్ట్ చేయటంతో గణెళిశ్ ను శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించాడని తెలిపారు. ఈ క్రమంలో శ్రీనివాస్ రెడ్డి మరికొంతమంది గణెళిశ్, చంద్రకళను కొట్టారని అన్నారు. దీంతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో శ్రీనివాస్ రెడ్డి తలకు గాయమైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 18న గణెళిష్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో తన భార్య, పాపపై దాడి గురించి ప్రస్తావించలేదని.. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 20న గణెళిశ్ అతని కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పిటిషన్ ప్రోగ్రెస్ గురించి అడిగారని.. 21న మౌనిక తన రెండు నెలల శిశివు కదలటం లేదని నాగర్ కర్నూల్ ప్రభుత్వాసు పత్రికి వెళ్లగా... డాక్టర్లు పరీక్షించి బ్రెయిన్ డెడ్ అని అదే రోజు ఉదయం 7.55 గంటలకు ప్రకటించినట్లు తెలిపారు. హాస్పిటల్ రికార్డు ప్రకారం కుటుంబం మెడికో లీగల్ కేసు, పోస్ట్ మార్టంకు ఒప్పుకోలేదని..పాప తండ్రి గణెళిశ్ తల్లి మౌనిక రిజిస్టర్ లో సంతకాలు చేసారని తెలిపారు.పోస్ట్ మార్టం నివేదిక ప్రకారం పాపకు లోపల బయట ఎలాంటి గాయాలు లేవని నిర్ధారణ అయ్యిందని.. తెలిపారు. శ్వాసకోశ సమస్య వల్ల నిలోఫర్ లోని ఎన్.ఐ.సీ.యూలో 30 రోజుల పాటు చికిత్స అందించినట్లు తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 22న మౌనిక తాను ఎస్సి అని మరో కంప్లైట్ ఇచ్చిందని... తనను శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి దేవాలయ ప్రవేశం కోసం వంద రూపాయలు అడిగి కులం పేరుతో దూషించాడని తిట్టడంతోపాటు కొట్టాడని ఆరోపించింది. తనను, తన భర్తను, తన పాపపై దాడి చేసారని, మధు రెడ్డి పాపను తన్నటం వల్ల పాప రెండు మీటర్ల దూరం పడి చనిపోయిందని పిర్యాదు చేసారు. ఎస్సీ, ఎస్టీ పీఓఏ యాక్ట్ కింద కేసు నమోదు చేసి నాగర్ కర్నూల్ డీఎస్పీ విచారణ ప్రారంభించారు.ఈ కేసులో ముగ్గురు నిందితులు శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లను 23న అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. మిగత ముగ్గురు పరారీలో ఉన్నారని... ప్రత్యేక బృందాలు వారి కోసం గాలిస్తున్నాయని తెలిపారు.

## వివాహ బంధంతో ఒక్కటైన విరోష్

మొదటిపేజీ తరువాయి..

సంప్రదాయ పద్ధతిలో వివాహం జరిగింది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా జరుగుతోన్న ఈ వివాహానికి ఇండస్ట్రీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ వివాహ సంబరాల్లో భాగంగా విజయ్ – రష్మిక 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో సరదాగా ఓ చిన్న క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించినట్లు ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు. అలాగే బుధవారం హల్దీ వేడుకను నిర్వహించినట్లు విరోష్ జోడీ తెలియజేసింది. ఇక వీరి వివాహ విందును మార్చి 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలను రష్మిక అభిమానులతో పంచుకుంటూ 'హాయ్ మై లవ్స్.. నా భర్తను మీకు పరిచయం చేస్తున్నా మిస్టర్ విజయ్ దేవరకొండ ' అని పేర్కొన్నారు. ఇకపోతే పరిమిత సంఖ్యలోనే పెళ్లి వేడుకకు అతిథులు హాజరయ్యారు. ఇరు కుటుంబ సభ్యుల మధ్య వేడుక జరిగిందని సమాచారం. 4న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు.

# టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం



మొదటిపేజీ తరువాయి..

51 మంది మిలటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు ఉన్నారు.స్వాతంత్ర్యానంతరం నల్గొండ పార్లమెంటు నుంచి దివంగత రావి నారాయణరెడ్డి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిచారని అన్నారు. బూర్గుల రామకృష్ణరావు, పీవీ తెలంగాణ నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహించారన్నారు. గ్రూప్–1 పరీక్షలను నిర్వహించి నియామక పత్రాలను అందించామన్న సీఎం ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో అమ్మకుండా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి ఉద్యోగ నియామకాలు చేపట్టామన్నారు. హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు అభ్యర్థుల తరపున పోరాటం చేశామని గుర్తుచేశారు. కోర్టుల్లో వాదనలు బలంగా వినిపించామని రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులను కుటుంబసభ్యులుగా భావిస్తుందన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించామని, అన్ని జాగ్రత్తలు తీసుకుని పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారన్న ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులనే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోందని, వారి ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు అవుతాయని చెప్పారు. ఉద్యోగులే తమ కళ్లు, తమ ప్రతినిధులని కొనియాడారు. తాము ఎన్ని పాలసీలు చేసినా దానిని అమలులో ఉద్యోగులే చాలా



ముఖ్యమన్నారు.మీకు ఉద్యోగాలు వచ్చాయన్న సంతోషాన్ని కొంతమంది ఒక్క రోజు కూడా మిగిలించలేదు. ప్రభుత్వం గ్రూప్–1 ఉద్యోగాలను అమ్ముకుందని గిట్టని వాళ్లు ప్రచారం చేశారు. న్యాయస్థానాల్లో కూడా లీగల్ లిటిగేషన్లు పెట్టారు. రాజకీయ పార్టీలు చేసిన ఆరోపణలు మీరు చూశారు. ఎక్కడా కూడా ప్రభుత్వం తప్పులు చేయలేదు. ఆ అవకాశం ఇవ్వదు. ఈ పిల్లలు మెరిట్‌లోనే సెలెక్ట్ అయ్యారు. వాళ్లమీదున్న నమ్మకమే గ్రూప్–1,2 అధికారులుగా చేసింది. ఎవరూ ఏమనుకున్నా వాళ్ల పక్షాన నేను నిలబడ్డాను. మీలో చాలామంది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా అవ్వడానికి అవకాశం ఉంది. బాధ్యాతయుతంగా పనిచేయండి. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణకు సేవ చేయండని అన్నారు. మెకానికల్‌గా శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులను కలవటానికి రాలేదన్న సీఎం ఇదొక భావోద్వేగమని తెలిపారు. చిత్తశుద్ధితో పని చేసి గ్రూప్–1 అధికారులు ఐఏఎస్‌లుగా ఎంపిక కావాలని చెప్పారు. ఇందులో నుంచి కొద్దిమందే ఐఏఎస్ ఐపీఎస్‌లుగా అవుతారని మీపై ఉన్న బాధ్యతను బాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఉద్యోగులను ఉద్దేశించి మన మూలాలు, నేపథ్యం గుర్తుపెట్టుకుని ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ముందుగా నిరుద్యోగుల నుంచి ఉద్యోగులుగా మారిన వారందరూ ఇప్పుడు తల్లిదండ్రులను మంచిగా చూసుకోకపోతే తన ఆలోచన విఫలం అయినట్లుగానే భావిస్తానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తల్లిదండ్రులను చూసుకోకపోతే వారి జీతాల నుంచి 10 నుంచి 15 శాతం కోత విధించే పాలసీని రాబోయే అసెంబ్లీలో ప్రవేశపెడతామన్నారు. ఈ మధ్య తాను కూడా హార్వర్డ్ యూనివర్సిటీలో స్టూడెంట్‌గా వెళ్లానన్న సీఎం ఎంసీహెచ్‌ఆర్డీ హార్వర్డ్ మధ్య ఎంవోయూ చేస్తానని ప్రకటించారు. మరో ఆరు నెలల్లో హార్వర్డ్ యూనివర్సిటీ ఎంసీహెచ్ ఆర్డీకి రాబోతుందన్నారు. హార్వర్డ్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు.



# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

మొదటిపేజీ తరువాయి..

భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా



, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

మొదటిపేజీ తరువాయి..

కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూబాబాద్, మెదక్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది.పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంతరావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర – మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ – మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ – నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా – జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ – టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ – టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ – మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్– రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ – మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ – భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి – హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా – మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి – లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి – యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ – నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

ఆర్డర్ మేరకు వెలుగుమట్లలో భూదాన్ భూములని కులగొట్టింది వాస్తవమేనని చెప్పకొచ్చారు. వెలుగుమట్లలో 2023లో బీఆర్ఎస్ కూడా అక్కడ ఇళ్లు



కూలగొట్టిందని ప్రస్తావించారు. ఖమ్మంలో నష్టపోయిన నిరుపేదలందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మాటిచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. కేటీఆర్ అండ్ కో చేసే గ్లోబల్ ప్రచారాన్ని ఎవరు నమ్మొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అసెంబ్లీకి రమ్మంటే రారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తెలంగాణ హక్కులు వదులుకోమని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని అన్నారు. అయినా వారి యూట్యూబులతో వంకర మాటలు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ హయాంలో కమిషన్ వచ్చే పనులు మాత్రమే చేశారని.. అయినా ఆ ప్రాజెక్టులను తాము సరిచేస్తున్నామని చెప్పకొచ్చారు. వచ్చే నెల 16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభం అవుతోందని.. పారిపోకుండా రండి అన్ని అంశాలపై చర్చిద్దామని సవాల్ విసిరారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ కూడా రావాలని ఛాలెంజ్ చేశారు. కేసీఆర్ స్వార్థం వల్ల రాష్ట్రం 15ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహించారు.

## సీఎం రేవంత్‌తో హిమాచల్ మంత్రి భేటీ



హైదరాబాద్, ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.

## రెండోపెళ్లి కోసం దారుణం

నిజామాబాద్,ఫిబ్రవరి26(ప్రజాజ్యోతి): నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గన్నారంలో దారుణం జరిగింది. నిండు గర్భిణీని గొంతు నులిమి చంపాడు భర్త. ఈ నెల 22వ తేదీ రాత్రి నిద్రిస్తున్న భార్య సుమలతను చంపాడు భర్త నాగేష్. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భార్యను చంపి రెండో పెళ్లి చేసుకోవాలని నాగేష్ ఈ దారుణానికి పాల్పడ్డాడు. నిపోయాక సహజ మరణంగా చిత్రీకరించే యత్నం చేశాడు. అల్లుడు ప్రవర్తనపై అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది సుమలత తల్లి. ఈ మేరకు పోలీసులు నాగేష్?ను అదుపులోకి తీసుకుని తమదైన శైలీలో విచారించారు. పోలీసుల విచారణలో తానే చంపినట్లు ఒప్పుకున్నాడు నాగేష్. ఈ మేరకు నాగేష్?పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967